APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 21-11-2024 | సంపుటి : 15 | సంచిక : 136 | పేజీలు : 12 | వెల : 5/-



**పర్మిషన్ లేకుండానే ఎనిమిది అంతస్తులు!**

5లో



**ప్రభుత్వ విజయాలు వివరించేందుకు కళాయాత్ర**

3లో

# లగచర్ల లడాయి.. సర్కారు బడాయి!

- పొలిటికల్ ఎత్తుగడలో లగచర్ల బాధితులను ఒంటరి చేసే కుతంత్రం
- కేసుల పేరిట అటు ప్రతిపక్షం, ఇటు గిరిజనుల నోరుమూయించే యత్నం
- రైతులను భయపెట్టి బలవంతంగా భూములు లాక్కునే పన్నాగం
- ప్రతిపక్ష నేతల కస్టడి.. పరామర్శకు వెళ్లేవారి కట్టడి
- ప్రపంచానికి తెలియకుండా గిరిజన గూడేల్లో ఇంటర్నెట్ సేవలకు బ్రేక్..
- పచ్చని పొలాల్లో ఫార్మా చిచ్చు.. రైతులపై సర్కారు బిగిస్తున్న ఉచ్చు..!

**నీలగిరివార్త, స్టేట్‌బ్యూరో :** ఫార్మా కంపెనీ చిచ్చు.. గిరిజన రైతులపై సర్కారు ఉచ్చు బిగిస్తోంది. లగచర్లలో పుట్టిన లడాయిని సాకుగా చూపి ప్రభుత్వం బడాయి ప్రదర్శించే ప్రయత్నం చేస్తోంది. అమాయక గిరిజన రైతులను భయపెట్టి బలవంతంగా భూములు లాక్కునే పన్నాగం పన్నుతోంది. బాధితులకు అండగా నిలిచేందుకు అవకాశం లేకుండా ప్రతిపక్షాలను కేసులతో కట్టడి చేస్తూ నిరుపేద రైతులను ఒంటరి చేసి కాగల కార్యం సాధించుకునేందుకు పావులు కదుపుతోంది. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండల్ గిరిజన తండాలు అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకుల మధ్య రాజకీయాల మధ్య నలిగిపోతున్నాయి. వాస్తవానికి ఇక్కడి గిరిజనులు ఫార్మా కంపెనీని బలంగా వ్యతిరేకిస్తున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా మొండి వైఖరి అవలంబిస్తోంది. ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములను కోల్పోతున్నామనే ఆవేదనను పట్టించుకునే

మిగతా 2వ పేజీలో...





## లగచర్ల సంఘటన రివర్స్!

- సీఎం రేవంత్ మెడకు చుట్టుకోనుందా?
- రెండు వారాలుగా వార్తల్లో లగచర్ల గ్రామం జగడం
- సర్కారు ఆలోచన ఎలా ఉన్నా అమలు విధానమే సమస్య?
- వేరే నియోజకవర్గమైతే గొడవలవుతాయన్న ఉద్దేశం
- సీఎం స్వయంగా రైతులతో మాట్లాడి కన్విన్స్ చేసుంటే సమస్య వేరేతీరు!
- తమ్ముడు తిరుపతిరెడ్డి రంగంలోకి దిగడమే వివాదాస్పదం
- రేవంత్‌ను నెగిటివ్‌గా చిత్రీకరించడంలో బీఆర్ఎస్ సక్సెస్?
- కలెక్టర్ మీద దాడి బాధ్యుడు రేవంతే అంటున్న ఎంపీ అరుణ
- గిరిజన మహిళలు సమస్యను తుదకు రాష్ట్రపతి దగ్గరకు

2లో



## ఎములాడలో ఎనుముల!

- రాజన్నను దర్శించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి
- రాజరాజేశ్వరుడికి కోడె మొక్కులు, ప్రత్యేక అర్చనలు
- పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం

**నీలగిరివార్త - వేములవాడ ప్రతినిధి :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి తొలిసారి పర్యటిస్తున్నారు. దాదాపు 500 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టారు తొలుత హెలికాప్టర్లో వేములవాడకు చేరుకున్న సీఎం రేవంత్ వేములవాడ లో రాజన్నను దర్శించుకు న్నారు. అనంతరం ఆలయాభివృద్ధి పనులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని వర్చువల్‌గా

మిగతా 2వ పేజీలో...



## పాఠశాలలో ఫుడ్ పాయిజన్

- 50 మంది విద్యార్థులకు అస్వస్థత
- నాసిరకం భోజనం పెడితే జైలుకు పంపుతామని సీఎం ప్రకటించిన వారం రోజులకే ఘటన
- సీఎం ఏం చర్య తీసుకుంటారో?

2లో

## మంట పెడుతున్న మంత్రి పదవి

- మంచిర్యాలలో ఎమ్మెల్యే పీఎస్ఆర్
- చెన్నూర్‌లో ఎమ్మెల్యే వివేక్
- గిచ్చి కయ్యం పెడుతున్న సోషల్ మీడియా సందేశాలు.



**నీలగిరివార్త - ఇన్వెస్టిగేషన్ బ్యూరో అనిల్ భగత్:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల నియోజకవర్గ శ్యాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావ్, చెన్నూరు నియోజకవర్గ శ్యాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామిల మధ్య రోజురోజుకు దూరం పెరుగుతుంది అనడానికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి ఇటీవల చోటుచేసుకుంటున్న సంఘటనలు. రెండు నెలల క్రితం ఉ పముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రామగుండం వచ్చిన నేపథ్యంలో ఫ్లెక్సీల పంచాయతీ తెరమీదకు రావడంతో చెన్నూరు నియోజకవర్గానికి రావాల్సిన ఉపముఖ్యమంత్రి పర్యటనకు బ్రేక్ పడింది. చెన్నూరు నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తలు నాయకులు అందరూ ఎమ్మెల్యే వివేక్ నేతృత్వంలో ఏర్పాట్లు పూర్తి చేసుకున్న ఉపముఖ్యమంత్రి రాకపోవడంతో ఎమ్మెల్యే, ఎంపీ తోపాటుగా కార్యకర్తలు, నాయకుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. ఉపముఖ్యమంత్రి చెన్నూరు పర్యటనకు వెళ్లడంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే పిఎస్ఆర్,

మిగతా 2వ పేజీలో...




## జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలి


- పథకాలకు, అక్రిడేషన్ కార్డులకు లింకు పెట్టవద్దు..
- ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అమలు చేయాలి
- ఐ అండ్ పీఆర్ కమిషనర్‌కు టీఎస్‌జేయూ వినతి

2లో

# షర్మిల ఛరిష్మా తగ్గిందా?

- కాంగ్రెస్‌లో వైఎస్ గ్రాఫ్ పడిపోతుంది!
- షాడో షర్మిల నాయకత్వం గెలుపుతో కాంగ్రెస్ పార్టీ ఓడింది?
- కుటుంబ తగాదాలతో కాంగ్రెస్ పార్టీకి సంబంధం ఏమిటి?
- సొంత అజెండాతోనే షర్మిల ముందుకు.. పార్టీ వెనుకంజ?
- షర్మిల నాయకత్వంలో మహిళలకు ప్రాధాన్యత కరువు?
- పిసిసి షర్మిల నాయకత్వంలో జరిగిన ఎన్నికల్లో డకౌట్?
- ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుల ప్రమాణస్వీకారం అడ్రస్‌లు గల్లంతు?
- సమన్వయకర్తల ప్రకటనలోనే అబాసుపాలు





**బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరివార్త :** కాంగ్రెస్ పార్టీ కేంద్ర స్థానమైన న్యూఢిల్లీలో ఏపీ పిసిసి షర్మిలకు మద్దతు పూర్తిగా లభించడం లేదని,అందుకే ఆమె పీసీసీ పదవి త్వరలో అవుట్ అయ్యే ప్రమాదం ఉ ందని సొంత పార్టీ నేతలే అనుకుంటున్నారు..!షర్మిల నాయకత్వంలో ముందుకు వెళ్ళడానికి ఆంధ్రలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎవరు ముందుకు రావడానికి ఇష్ట పడటం లేదంటా..?ఆంధ్రప్రదేశ్ లో గడిచిన 25 పార్లమెంట్ స్థానాలకు,175 అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్ష ఎన్నికల్లో సైతం సీట్ల పంపకంలో షర్మిల అన్యాయం చేశారని,కష్ట పడేవారిని పక్కన పెట్టి అప్పటి కప్పుడు పార్టీలో చేరిన వారికి టిక్కెట్లు కేటాయించి " పార్టీ ఫండ్ " విషయంలో కూడా అవక తవకలు చేశారని సీనియర్ నేతలు గుర్రుగా ఉన్నారు. అందుకే షర్మిల చెప్పిన కూడా ఏ కార్యక్రమానికి నాయకులు వెళ్ళడా నికి ఇష్టపడటం లేదంటూ పార్టీలో గల కొందరు సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటై 8 నెలలు గడుస్తున్నప్పటికీ చంద్రబాబు సర్కార్ ప్రకటించే సూపర్ సిక్స్ హామీల విషయంలో కాంగ్రెస్ పోరాడాల్సింది పోయి కేవలం జగన్ పై అక్కసు వెళ్లగక్కడం షర్మిల యొక్క వైఖరి అర్థం అవుతుంది.కూటమి ప్రభుత్వం పై కనీసం నోరు మెదపని స్థితిలో షర్మిల ఉన్నారు.ఈ పరిస్థితులను గమనిస్తున్న జాతీయ కాంగ్రెస్ నాయకులు త్వరలోనే షర్మిల పై ఒక నిర్ణయానికి రానున్నట్టుగా న్యూఢిల్లీ నుండి విశ్వసనీయ వర్గాల సమాచారం.ఏపీ కాంగ్రెస్ లో షర్మిల ఒంటరి అయింది అన్న భావన కూడా బహిర్గతంగానే వ్యక్తం అవుతోంది.జగన్ వర్సెస్ షర్మిల ఆస్తుల వివాదంలోకి అతి ఉత్సాహంగా టీడీపీ ఎంట్రీ ఇచ్చినా సొంత పార్టీ నేతలు మాత్రం మౌనం దాల్చారంటేనే ఏపీ కాంగ్రెస్ లో షర్మిల గ్రాఫ్ పోయింది అనడానికి నిదర్శనం. ఆఖరికి

మిగతా 2వ పేజీలో...




## ఆ ఆరుగురితోనే అందరికి శని!

- వరంగల్ జర్నలిస్టులకు శాపంగా సిక్స్‌మెన్ కమిటీ
- అసలు వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం.
- సిక్స్‌మెన్ కమ్యూనిటీకి అసలు బాధ్యులెవరు?
- బాధ్యతారాహిత్యంతో ఇళ్ల స్థలాల జాబితా ఎంపిక
- వర్కింగ్ జర్నలిస్టులపై అవగాహన లేక అడ్డగోలు నిర్ణయాలు
- సీనియర్ జర్నలిస్టులమని చెప్పుకుంటూ బెదిరింపులు

2లో




## కొడంగల్‌కు కాంగ్రెస్ బృందం!

- లగచర్లలో గ్రౌండ్ రిపోర్ట్‌కు ఎంపీ మల్లు రవి టీమ్
- బాధితులకు నేడు రాష్ట్రపతి నుంచి పిలుపుకు ఛాన్స్

2లో

## ఢిల్లీ మంత్రివా? గల్లీ మంత్రివా?



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి సెటైర్లు

2లో

# ఆ ఆరుగురితోనే అందరికి శని!

- వరంగల్ జర్నలిస్టులకు శాపంగా సిక్స్‌మెన్ కమిటీ
- అసలు వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం.
- సిక్స్‌మెన్ కమ్యూనిటీకి అసలు బాధ్యులెవరు?
- బాధ్యతారాహిత్యంతో ఇళ్ల స్థలాల జాబితా
- అవగాహన లేక అడ్డగోలు నిర్ణయాలు
- సీనియర్ జర్నలిస్టులమని చెప్పుకుంటూ బెదిరింపులు




**వరంగల్‌బ్యూరో - నీలగిరివార్త :**

వరంగల్ గ్రేటర్ ప్రెస్ క్లబ్ పరిధిలోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఎంపిక విషయంలో గందరగోళం తొలగడం లేదు. ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని మొదటి ప్రాధాన్యతగా హౌసింగ్ సొసైటీ వాళ్లకు ఇస్తామని మిగిలిన అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఎంపిక చేసి వారికి కూడా కేటాయిస్తామని తెలిపారు. ఈ తరుణంలో గ్రేటర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సొసైటీలో లేని అర్హులైన జర్నలిస్టులను ఎంపిక చేసి వారి లిస్టును ప్రభుత్వానికి అందజేయవలసిందిగా కోరారు. గ్రేటర్ ప్రెస్ క్లబ్ పరిధిలో మూడు నగరాలు ఉన్నాయి. ప్రాంతాలవారీగా వివిధ పేపర్లలో వర్కింగ్ జర్నలిస్టు పనిచేస్తున్నారు. ఎలక్ట్రానిక్ మీడియా ప్రాంతాల వారీగా జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారు. జర్నలిస్టుల ఎంపిక విషయంలో మూడు ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులతో ప్రెస్ క్లబ్ పరిధిలో సమావేశం ఏర్పాటు చేసి కమిటీని ఏర్పాటు చేసి ఎంపిక ప్రక్రియ చేపట్టివలసి ఉండగా. తమ ఇష్టా రీతిన ఒంటెద్దు పోకడతో వాళ్లకు వాళ్లే సిక్స్ మెన్ కమిటీని ఏర్పాటు చేసుకొని ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోమని ప్రకటన విడుదల చేశారు. కానీ దానికి సంబంధించిన నియమావళి ఏది తెలియపరచలేదు. దీంతో ఈ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు అందరూ ఇళ్ల స్థలాల కోసం ప్రెస్ క్లబ్ కమిటీకి దరఖాస్తులు అందజేశారు. ఈ ప్రక్రియలో గ్రేటర్ పరిధిలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు ఎవరు ఏంటీ అనేది సిక్స్‌మెన్ కమిటీకి పూర్తిస్థాయిలో అవగాహన లేదు. సిక్స్‌మెన్ కమిటీ సభ్యులు కేవలం హనుమకొండ ప్రాంతంకు చెందిన వాళ్లు కావడంతో ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారనేది కమిటీ సభ్యులకు అవగాహన లేకపోవడంతో తూర్పులో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం జరిగింది. సిక్స్ మెన్ కమిటీ సభ్యులు ఏ ప్రాతిపదికన అర్హులైన జర్నలిస్టులను పరిశీలించి కేటాయించారనేది అంతు పట్టని విషయం. గత రెండు సంవత్సరాలుగా గ్రేటర్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాల పేరిట జర్నలిస్టులను అయోమయానికి గురి చేస్తున్నారు. సీనియర్ జర్నలిస్టులమని, యూనియన్ కమిటీ నాయకులమని చెప్పుకుంటూ నగరంలో పెత్తనం చెలాయించుకుంటూ తమ సొంత అవసరాలకు నాయకులను అధికారులను వాడుకుంటూ జర్నలిస్టులపై పెత్తనం చలాయిస్తున్నారు. ఇప్పటికైనా ప్రెస్ క్లబ్లో కొత్త సభ్యులకు అవకాశం కల్పించాలని అలాగే పరపతి సంఘాల్లో కూడా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని అర్హతకు సంబంధించిన నియమావళిని రూపొందించి అర్హులైన జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

## జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలి

**ఐ అండ్ పీఆర్ కమిషనర్‌కు టీఎస్‌జేయూ వినతి**

**వరంగల్‌బ్యూరో - నీలగిరివార్త :**

జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ కుమార్ కు సమర్పించిన వినతి పత్రంలో కోరారు. అన్ని జర్నలిస్ట్ యూనియన్లకు అక్రిడేషన్ కమిటీలో భాగస్వామ్యం కల్పించాలని వారు కోరారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్‌యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపాని నాగరాజు, రాష్ట్ర నాయకులు క్రాంతికుమార్ లు కమిషనర్ ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణలో జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి భద్రత, హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యతని వారు అన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు వంటి అనేక సమస్యలను నివారించాలని వారు కోరారు. జర్నలిస్టుల భద్రతను సమర్థవంతంగా పరిరక్షించేందుకు జర్నలిస్టుల రక్షణ చట్టం తప్పనిసరిగా రూపొందించి అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా



జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు అక్రిడిటేషన్ లింకును తీసివేయాలని, ప్రస్తుత పరిస్థితుల్లో అక్రిడిటేషన్ కార్డులు పొందని అనేక మంది జర్నలిస్టులు తమ వృత్తి సేవలను కొనసాగించడంలో తీవ్రమైన ఆర్థిక వృత్తిపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టుకు అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జర్నలిస్టులపై దాడుల నివారణ కోసం కమిటీలను నియమించాలని, బాధితులకు న్యాయం అందించడా నికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో కమిటీలను పునరుద్ధరించాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల,స్థలాలు కేటాయించడంలో ప్రస్తుత యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించే సంఘాలకు మాత్రమే కాకుండా ప్రభుత్వం స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. డిమాండ్లను కమిటీ దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## పాఠశాలలో ఫుడ్ పాయిజన్

**50 మంది విద్యార్థులకు అస్వస్థత**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి - నీలగిరివార్త:**

ప్రభుత్వ పాఠశాలలలో, గురుకుల పాఠశాలలో నాసిరకం భోజనం పెడితే సంబంధిత శాఖ అధికారులతో పాటు, నిర్వాహకులను జైలుకు పంపుతా అంటూ నవంబర్ 14న జరిగిన ఎల్బీ స్టేడియంలో బాలల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇవి.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వారం రోజులు గడవక ముందే నారాయణపేట జిల్లాలో నాసిరకం ఆహారం తిని 50 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ చర్య తీసుకుపోతారో అందరూ ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు. ఇక వివరాలు కి వెళ్తే..రాష్ట్రంలోని విద్యాలయాల్లో మరోసారి ఫుడ్పాయిజన్ ఘటన వెలుగులోకి వచ్చింది. నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తుండగా ఒక్కసారిగా వాంతులు చేసుకున్నారు. ఇది గమనించిన పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వెంటనే విద్యార్థులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. అక్కడ సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడంతో ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం 9 మంది విద్యార్థులను మక్తల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మరో 9 మందిని మహబూబ్నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఫుడ్ పాయిజనింగ్ కి గురైన ఘటనలో 8 మంది విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉంది. మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో 450 మంది విద్యార్థులు చదువుతున్నారు. మధ్యాహ్న భోజనంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు విద్యార్థులకు అన్నం, సాంబారుతో పాటు గుడ్డును వడ్డించారు. అయితే నాసిరకం గుడ్లు, నిత్యవసర వస్తువులతో చేసిన వంటలు తినడం వల్లే విద్యార్థులు తీవ్ర వాంతులతో స్పృహ తప్పిపడిపోయారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. చాలా రోజులుగా పాఠశాలలో విద్యార్థులకు నాణ్యత లేని భోజనాన్ని వడ్డిస్తున్నారని తెలిపారు. కాగా.. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాగనూరు ప్రభుత్వ దవాఖానాకు వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన వైద్య చికిత్సలను అందించాలని సూచించారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిని ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని మాగనూరు ఎస్సైను ఎమ్మెల్యే ఆదేశించారు.

## కొడంగల్‌కు కాంగ్రెస్ బృందం!

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

బీఆర్ఎస్ పోరాటం ఫలిస్తుందా? అంటే అవుననే చెప్పొచ్చు. బీఆర్ఎస్ అక్కడి ప్రజల పోరాటంతో ఎట్టకేలకు కొడంగల్‌కు కాంగ్రెస్ బృందం వెళుతోంది. లగచర్ల ఘటనలో గ్రౌండ్ రిపోర్ట్ తీసుకోనున్నారు ఎంపీ మల్లు రవి టీమ్. తొలుత రైతులను కలిసి వారి అభిప్రాయాల్ని సేకరించనున్నారు మల్లు రవి. ఆపై కలెక్టర్‌తో పాటు అధికారులతో భేటీ కానున్నారు. అనంతరం కొడంగల్‌లో మీడియా సమావేశం ఉంటుంది. ఇక అటు ఢిల్లీలోనే లగచర్ల బాధితులు ఉన్నారు. రాష్ట్రపతిని కలిసాకే వెనక్కి రావాలని పట్టుదల తో రైతులు ఉన్నారు. ఇప్పటికే బాధితుల తరపున అపాయింట్ మెంట్ కోరింది బీఆర్ఎస్. లగచర్ల ఘటన సమాచారం ఇవ్వాలని కోరింది రాష్ట్రపతి కార్యాలయం. అధికారులు నివేదిక ఇవ్వడంతో నేడు రాష్ట్రపతి నుంచి పిలుపుకు ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.

## ఢిల్లీ మంత్రివా? గల్లీ మంత్రివా?

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి సెటైర్లు**

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై కోమటి రెడ్డి వెంకటరెడ్డి సెటైరికల్ కౌంటర్లు వేసారు. కేంద్ర మంత్రిగా గల్లీలో నిద్రలు ఏంటి? వారానికి 3 రోజులు ఇక్కడే ఉంటున్నారని ఎద్దేవా చేసారు. కేంద్ర మంత్రి పదవులు ఇచ్చింది ఢిల్లీలో ఉండడానికా? గల్లీలో ఉండదానికా? అని నిలదీశారు. కిషన్ రెడ్డి కి దమ్ముంటే నల్లగొండలో మూడు నెలలు పడుకొని కాళ్ళు చేతులు వంకలు కాకుండా హైదరాబాద్ వస్తారా? అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి ఢిల్లీలో దోమల భాధకు తట్టుకోలేక హైదరాబాద్ లో ఉంటున్నారన్నారు. బషీర్ బాగ్ లో రైతుల పై చంద్రబాబుతో కలిసి కేసీఆర్ కాల్పులు జరిపారని విమర్శించారు. 80వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ మూసీ శుద్ధీకరణ వద్దు ప్రకటన చేస్తే మేము ప్రాజెక్టు నిలిపివేస్తామన్నారు. నేనే మా ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి ప్రాజెక్టు ఆపమని కోరుతామని తెలిపారు. అనాడు కేటీఆర్ రైతులను పోలీసులను ఫార్మా సిటీ విషయంలో కొట్టించారని మండిపడ్డారు.

# లగచర్ల సంఘటన సర్కారుకే రివర్స్!

- సీఎం రేవంత్ మెడకు చుట్టుకోనుందా?
- రెండు వారాలుగా వార్తల్లో లగచర్ల గ్రామం జగడం
- సర్కారు ఆలోచన ఎలా ఉన్నా అమలు విధానమే సమస్య?
- వేరే నియోజకవర్గమైతే గొడవలవుతాయన్న ఉద్దేశం
- సీఎం స్వయంగా కన్విన్స్ చేసుంటే సమస్య వేరేతీరు!
- తమ్ముడు తిరుపతిరెడ్డి రంగంలోకి దిగడమే వివాదాస్పదం
- డీల్ చేయటంలో తిరుపతిరెడ్డి పూర్తిగా ఫెయిలయ్యారనే ప్రచారం
- రేవంత్‌ను నెగిటివ్‌గా చిత్రీకరించడంలో బీఆర్ఎస్ సక్సెస్?
- కలెక్టర్ మీద జరిగిన దాడి బాధ్యుడు రేవంతే అంటున్న ఎంపీ అరుణ
- సమాచార సేకరణలో పోలీసులు, ఇంటెలిజెన్స్ ఫెయిల్యూర్
- గిరిజన మహిళలు సమస్యను తుదకు రాష్ట్రపతి దగ్గరకు
- ఆదివాసీ మహిళగా ద్రౌపది ముర్ము సానుభూతి చూపే అవకాశం

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**



ఏ ముఖ్యమంత్రికి అయినా సొంత నియోజకవర్గంలో తిరుగుండని పరిస్థితి ఉండితీరాలి. సీఎంగా ఉన్న వ్యక్తి ఏనిర్ణయం తీసుకున్నా తన నియోజకవర్గం బాగా అభివృద్ధిలోకి రావాలన్న ఉద్దేశ్యంతోనే తీసుకుంటారు. కాని సీఎం తీసుకుంటున్న నిర్ణయం వివాదాస్పదమై, జనాలు ఎదురు తిరిగితే అప్పుడు ఏమి చేయాలి ? ఇపుడీ విషయమే రేవంత్ రెడ్డి కి అర్థమవుతున్నట్లు లేదు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామం రెండువారాలుగా వార్తల్లో నిలుస్తోంది. లగచర్ల ఇపుడు వార్తల్లో ఊరుగా ఎందుకు మారింది ? ఎందుకంటే రేవంత్ తీసుకున్న నిర్ణయం వల్లే! తెలంగాణాలో ఫార్మా యూనిట్లకు పెద్దఎత్తున కేటాయించాలని రేవంత్ అనుకున్నారు. ఏ నియోజకవర్గాల్లో భూములు సేకరించాలన్నా, ఫార్మాకంపెనీలకు కేటాయించాలన్నా గొడవలు అవుతాయన్న ఉద్దేశ్యంతో ప్రయోగాత్మకంగాతన నియోజకవర్గం కొడంగల్ నే ఎంచుకున్నారు. రేవంత్ ఆలోచన కరెక్టే కాని అమలు చేసిన విధానం వల్లే సమస్య బాగా పెరిగిపోయింది. ఫార్మా కంపెనీలకు భూములు సేకరించాలని అనుకున్న రేవంత్ ముందు ఆ విషయాన్ని స్థానిక రైతులు, గ్రామస్తులతో మాట్లాడి వాళ్ళని కన్విన్స్ చేసుండాల్సింది. ఆపని చేయకుండా రైతులు, గ్రామస్తులతో మాట్లాడే బాధ్యత తన సోదరుడు తిరుపతిరెడ్డికి అప్పగించటంతోనే సమస్య ఉధృతమైంది. ఎప్పుడైతే తిరుపతిరెడ్డి రంగంలోకి దిగారో? విషయం వివాదాస్పదమైపోయింది. రేవంత్ మాట్లాడుంటే ముఖ్యమంత్రి హోదాలో మాట్లాడుతున్నారు కాబట్టి రైతుల సందేహాలను తీర్చి, ఇవ్వాల్సిన హామీలను ఇచ్చుంటే విషయం ప్రశాంతంగా సెటిల్ అయ్యేదేమో? ఆ పనిచేయకుండా ఎప్పుడైతే సోదరుడికి అప్పగించారో అప్పుడు విషయం పక్కదారి పట్టినట్లు అర్థమవుతోంది. రైతులు, గ్రామస్తులతో తాను మాట్లాడటం వేరు, తన సోదరుడు మాట్లాడటం వేరన్న విషయాన్ని రేవంత్ మరచిపోయారు. తాను మాట్లాడినా, తన సోదరుడు మాట్లాడినా ఒకటే అందరు ఒప్పుకుంటారన్న అతి ధీమాతో ఉండటంతోనే విషయం ఇపుడు వివాదాస్పదమైపోయి జాతీయస్థాయి లో హైలెట్ అవుతోంది తాను స్వయంగా రంగంలోకి దిగటమో లేకపోతే మంత్రి లేదా కలెక్టర్ ను రంగంలోకి దింపాల్సిన రేవంత్ ఆ పనేదో? చేయకుండా తన సోదరుడిని దింపటమే పెద్ద తప్పు. తిరుపతిరెడ్డి కూడా రైతులు, గ్రామస్తులతో సౌమ్యంగా మాట్లాడకుండా బెదిరించినట్లు మాట్లాడారనే ఆరోపణలు వినబడుతున్నాయి. తాను చెబితే రేవంత్ చెప్పినట్లే అన్న ధీమాతో సోదరుడు మాట్లాడారనే ప్రచారం జరుగుతోంది. రైతులు, గ్రామస్తులను డీల్ చేయటంలో తిరుపతిరెడ్డి పూర్తిగా ఫెయిలయ్యారనే ఆరోపణలు పెరిగిపోతున్నాయి. అందుకనే సోదరుడి ఫెయిల్యూర్ రేవంత్ ఫెయిల్యూర్ గా మిగిలిపోయింది. లగచర్లతో పాటు మరో రెండు గ్రామాల్లో కలిసి ఫార్మా యూనిట్ల కోసం 3500 ఎకరాలను సేకరించాలని రేవంత్ టార్గెట్ పెట్టుకున్నారు. రైతులు, గ్రామస్తుల భూములను సేకరించాలని అనుకున్నపుడు రేవంత్ విషయాన్ని జాగ్రత్తగా డీల్ చేసుండాలి. తన నియోజకవర్గం, తన గ్రామాల్లోని జనాలు తాను ఏమి చెప్పినా ఎదురు మాట్లడకుండా వింటారన్న అతి విశ్వాసం వల్లే ఇపుడీ పరిస్థితికి కారణమైంది. భూములు పోయేవాళ్ళల్లో అత్యధికులు గిరిజనులే కావటం కూడా వివాదం ఇంత సంచలనమై పోయింది. బీఆర్ఎస్ హయాంలో ఫార్మా ఇండస్ట్రీ అంటేనే కాలుష్య కారకమని రేవంత్ పదేపదే చేసిన ఆరోపణలు, ప్రకటనలు కూడా ఇపుడు తన మెడకు చుట్టుకుంటున్నాయి. ఫార్మా పరిశ్రమకు సంబంధించి ఫోర్త్ సిటీ లేదా ఫ్యూచర్ సిటీలో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ యూనిట్లు ఏర్పాటు చేస్తూ తన నియోజకవర్గంలో మాత్రం కాలుష్యకారకమైన ప్రొడక్షన్ యూనిట్లు ఏర్పాటు చేస్తుండటం కూడా రేవంత్ నిర్ణయానికి జనాలు అడ్డంతిరగటానికి మరో కారణమైంది ఏడాదికి మూడుపంటలు పండే తమ భూములను కాలుష్యకారకమై న పరిశ్రమల ఏర్పాటుకు ఇచ్చేది లేదని గిరిజన రైతులు గట్టిగా రేవంత్ నిర్ణయానికి అడ్డం తిరిగారు. వ్యవసాయం చేయటం, పంటలు పండిచంటం మినహా తమకు వేరే వ్యాపకాలు తెలీవని, ఇపుడీ భూములు ప్రభుత్వం తీసేసుకుంటే తామెలా బతకాలన్న రైతుల ప్రశ్నకు ప్రభుత్వం దగ్గర సమాధానంలేదు. గ్రామసభలో కలెక్టర్ ప్రతీక్ జైన్ పైన దాడి జరిగిన తర్వాత రెండు రోజులు తిరుపతిరెడ్డి వ్యవహారం కూడా వివాదాస్పదమైంది. లగచర్లతో పాటు మరో రెండు గ్రామాల్లో తిరిగిన తిరుపతిరెడ్డి రైతులు, రైతు కుటుంబాలను బెదిరించారని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. తమ నిర్ణయానికి ఎదురుతిరిగితే పరిస్థితులు మామూలుగా ఉండవని తిరుపతిరెడ్డి బెదిరించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతిపక్షాల ఆరోపణలు చూస్తుంటే తిరుపతిరెడ్డి ఓవర్ యాక్షన్ వల్లే వ్యవహారం ఇంతగా వివాదాస్పదమై పోయిందనే అనుమానాలు పెరిగిపోతున్నాయి. ఇంతాచేస్తే రేవంత్ సోదరుడు అన్న ట్యాగ్ తప్ప తిరుపతిరెడ్డికి మరో హోదానే లేదు. కలెక్టర్ మీద దాడి తర్వాత భూసేకరణ విషయం అత్యంత వివాదాస్పదమవ్వటంలో బీఆర్ఎస్ పాత్ర చాలానే ఉంది. లగచర్ల ఘటన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు రేవంత్ ను వ్యక్తిగతంగా నెగిటివ్ గా చిత్రీకరించటంలో బీఆర్ఎస్ సక్సెస్ అయ్యిందనే అనుకోవాలి. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ తన పని తాను చేసుకుపోతోంది. తానంటేనే నిలువెల్లా మండిపోయే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లాంటి వాళ్ళు ప్రతిపక్షంగా ఉన్నపుడు రేవంత్ ఎంత జాగ్రత్తగా ఉండాలి? కొడంగల్ తన నియోజకవర్గం కాబట్టి తనకు ఎదురులేదని అనుకున్నట్లున్నారు. అందుకనే గొడవ జరిగి రెండువారాలు దాటిపోయినా ఇప్పటివరకు రైతులు, గ్రామస్తులతో రేవంత్ మాట్లాడలేదు. పైగా ఎన్ని గొడవలు జరిగినా భూములు సేకరించటం ఖాయమని తిరుపతిరెడ్డి చెబుతున్నట్లుగా ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. గ్రామస్తులు, రైతులను బీఆర్ఎస్ రెచ్చగొట్టిందో లేకపోతే గొడవ జరిగిన తర్వాతే కారుపార్టీ నేతలు సీన్ లోకి ఎంటరయ్యారో? తెలీదు. ఏదేమైనా పై రెండింటిలో ఏది జరిగినా ఇంటెలిజెన్స్ ఫెయి ల్యూర్ స్పష్టంగా బయటపడింది. కలెక్టర్ మీదే గ్రామసభలో దాడి జరిగిదంటే సమాచార సేకరణలో పోలీసులు, ఇంటెలిజెన్స్ ఫెయిల్యూర్ ఎంతుందో అర్థమవుతోంది. కలెక్టర్ మీద దాడికి కారణమని గుర్తించిన వారిని, అనుమానించిన వారి కోసం పోలీసులు పై మూడు గ్రామాల్లో అర్ధరాత్రుళ్ళు ఇళ్ళపైన దాడులు చేశారు. దాడికి కారకులు ఇళ్ళలో లేకపోతే ఇంట్లో ఉన్న ఆడవాళ్ళ ని తీసుకెళ్ళి స్టేషన్ లో నిర్బంధించారు. దాంతో వివాదం మరింతగా ముదిరిపోయింది. మగవాళ్ళ ఆచూకీ చెప్పమని తమను పోలీసులు బాగా టార్చర్ పెట్టారని మహిళలు కన్నీరు మున్నీరవుతూ జాతీయ ఎస్సీ,ఎస్టీ కమీషన్ జాతీయ మానవహక్కుల కమీషన్ కు ఫిర్యాదు చేశారు. రేవంత్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలో బాధిత మహిళలతో బీఆర్ఎస్ నేతలు మీడియాతో కూడా మాట్లాడించారు. కొడంగల్ కోర్టులో బాధితులకు అవసరమైన న్యాయ సహాయం అందిస్తోంది. ఎస్సీ,ఎస్టీ జాతీయ కమీషన్ దగ్గరకు బాధితులు ముఖ్యంగా మహిళలను తీసుకెళ్ళి ఫిర్యాదులు చేయించింది. రాష్ట్రపతి ద్రౌపధి ముర్ము దగ్గరకు బాధిత మహిళలను తీసుకెళ్ళి ఫిర్యదులు చేయించే ఉద్దేశ్యంతో అపాయిట్మెంట్ కోసం ప్రయత్నం చేస్తున్న విశయం తెలిసిందే! ప్రతిపక్షంగా తాను ఏమిచేయాలో బీఆర్ఎస్ అంతా చేస్తోంది. ఇదే సమయంలో అధికారపార్టీగా విషయాన్ని సున్నితంగా డీల్ చేయటంలో కాంగ్రెస్ ఫెయిలైంది. ఇదే విషయమై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతు రేవంత్ ఫెయిల్యూర్లను కవర్ చేసుకోవటానికి లగచర్ల ఘటనను కావాలనే రేపినట్లు మండిపడ్డారు. పాలనలో తన ఫెయిల్యూర్లను బీఆర్ఎస్ పైకి నెట్టేసేట్లుగా రేవంత్ మాట్లాడుతున్నారని చెప్పారు. తమ హాయంలో ఫార్మాయూనిట్ల కోసం 14 వేల ఎకరాలను సేకరించిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేస్తున్నారు తాము సేకరించిన వేలాది ఎకరాలు ఉండగా మళ్ళీ కొత్తగా ఫార్మా యూనిట్ల పేరుతో రేవంత్ భూమిని సేకరించాల్సిన అవసరం ఏముందని నిలదీస్తున్నారు. తన అల్లుడి కంపెనీ ని కొడంగల్ లో ఏర్పాటు చేయించే ఆలోచన తోనే రేవంత్ కొత్తగా భూసేకరణ చేస్తున్నట్లు కేటీఆర్ ఆరోపించారు. కొడంగల్ లో సేకరించాలని అనుకుంటున్న భూమంతా అల్లుడి కంపెనీ కోసమే అని బీజేపీ ఎంపీ డీకే అరుణ కూడా ఆరోపిస్తున్నారు. రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి ఏ హోదాలో రైతులు, గ్రామస్తులను బెదిరిస్తున్నాడంటు కేటీఆర్, డీకే ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు. రేవంత్ చేతకాని తనంవల్లే లగచర్ల గ్రామసభలో కలెక్టర్ మీద దాడి జరిగిందని అరుణ అంటున్నారు. కలెక్టర్ మీద జరిగిన దాడిని ఖండించిన అరుణ అందుకు కారకుడు మాత్రం రేవంతే అని గట్టిగా ఆరోపిస్తున్నారు. తిరుపతిరెడ్డి యధేచ్చగా నియోజక వర్గంలో తిరుగుతున్నపుడు మహబూబ్ నగర్ ఎంపీగా తనకు మాత్రం పోలీసులు ఎందుకు ఆంక్షలు విధిస్తున్నారని అరుణ భగ్గుమని మండిపోతున్నారు. గొడవ జరిగిన తర్వాత లగచర్ల బాధితులను పరామర్శించేందుకు ఎంపీ ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకున్నారు గ్రామంలోకి అడుగుపెట్టనిచ్చేది లేదని డీకే అరుణను పోలీసులు అడ్డుకున్నారు. కలెక్టర్ మీద దాడికి కొడంగల్ మాజీ ఎంఎల్ఏ పట్నం నరేందర్-బోగామోని సురేష్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణలే కారణం అని పోలీసులు చెప్పటాన్ని కేటీఆర్ ఖండించారు. తమ పార్టీ నేతల మధ్య ఫోన్ సంభాషణలు జరిగితే తప్పేమిటని పోలీసులను కేటీఆర్ నిలదీశారు. పట్నంతో సురేష్ ఎన్నిసార్లయినా ఫోన్ లు మాట్లాడుకుంటారని ఆ విషయం మీకెందుకు? అని కేటీఆర్ పోలీసులను ప్రశ్నిస్తున్నారు. గొడవకు ముందురోజు ఇద్దరు 84 సార్లు ఫోన్లో మాట్లాడుకుంటే అరెస్టు చేసేస్తారా? అంటు కేటీఆర్ నిలదీస్తున్నారు. పట్నం అరెస్టు విషయమై కోర్టులో జరుగుతున్న విచారణలో జడ్జీ ఏ విధంగా స్పందిస్తారో చూడాలి. స్మూత్ గా జరిగిపోవాల్సిన భూసేకరణ విషయాన్ని అత్యంత వివాదాస్పదం చేసి జాతీయస్థాయికి చేర్చటంలో రేవంత్ ఫెయిల్యూర్ స్పష్టంగా కనబడుతోంది. మరి ఈ వివాదం చివరకు ఎక్కడిదాకా వెళుతుందో ఎదురు చూడాల్సింది ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## మంట పెడుతున్న మంత్రి పదవి

మొదటిపేజీ తరువాయి..

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లు అడ్డు చెప్పారని సొంత పార్టీ నేతలు కొంతమంది చెప్పకనే చెప్పడం లేదు తీవ్ర వర్షాలు కురుస్తున్నా నేపథ్యంలో భట్టి రాలేకపోయారు అనేవారు లేకపోలేదు. అంపశయ్య పై ఉన్న కాంగ్రెస్ పార్టీని జిల్లాలో బలోపేతం చేసేందుకు ప్రేమ్ సాగర్ రావ్, సురేఖ దంపతులు తెరాస పార్టీకి ఎదురు నిలిచి చేసిన సాహసం మాములు విషయం కాదు అలాగే వారు చేసిన సేవ కార్యక్రమాలకు సాటిలేదని చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీకి కేర్ ఆఫ్ అడ్రస్ కాకా కుటుంబం అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివర్ణిస్తు చెప్పడం గొప్ప విషయం. కాకా కుమారులు ఎమ్మెల్యేలు వినోద్, వివేక్ లు రాజకీయ క్రీడల్లో వెలకట్టలేని సమయం కోల్పోయి సంపూర్ణమైన రాజకీయ బాధితులగా నిలవడం గత సంవత్సరం అక్టోబర్ మాసం వరకు కార్యకర్తలు లేక ఒంటరిగా కథనారంగంలో నిలిచి ముందుకు రావడం కాదనలేని సత్యం. కర్ణుడి చావుకు వంద కారణాలు అన్నట్లు, వివేక్ పై జరిగిన విషప్రచారాన్ని సొంత వి6, వెలుగులు సైతం నివరించలేక



తట్టుకోలేక ఎంతో క్లిష్టమైన పరిస్థితిని వివేక్ చవిచూశారు. వెలకట్టలేని స్వీయ అనుభవంతో తిరిగి తిరుగు లేని నేతగా వివేక్ వెంకటస్వామి ఎదుగుతున్నారు. సింహ గర్జన కార్యక్రమంతో యావత్తు దేశం వివేక్ వెంకటస్వామి వైపు చూడనున్న తరుణంలో అంతకు పదిరోజుల ముందే మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రేమ్ సాగర్ రావ్ ఆదేశాలతో ప్రతిష్టాత్మకంగా ఆసుపత్రి శంకుస్థాపనకు మంత్రులు వస్తుండటం జరుగుతుంది. అందుకు సంబంధించిన ఆహువణం పత్రికలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పెరు లేకపోవడంతో గడ్డం కుటుంభం అభిమానులు నియోజకవర్గం



వ్యాప్తంగా మండిపడుతున్నారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్ మీడియా సమావేశలకు సైతం వి మీడియా సహకరించడం లేదని పిఎస్ఆర్ వర్గం నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిల నడుమ పెరుగుతున్న దూరం వైరంగా మారడానికి ఆధ్యం పోస్తున్నాయి పెరు ఊరు లేని పత్రికల కథనాలతో విశ్వాసం ముసుగులో అతి ఉసహం చూపిస్తున్న సోషల్ మీడియా నిరుద్యోగులు అనేది తేటతెల్లం అయితే ప్రజలు మాత్రం మంచిర్యాల జిల్లాలో మంట పెడుతుంది మంత్రి పదవే అంటున్నారు.

## లగచర్ల లడాయి.. సర్కారు బడాయి!

మొదటిపేజీ తరువాయి..

వారు లేక చివరకు అధికారులపై దాడికి దారి తీసింది. భూములు ఫార్మాకు అప్పగిస్తే వారి భవిష్యత్‌కు సరైన భద్రత కల్పిస్తామనే హామీ ఇవ్వకపోగా, జరిగిన సంఘటనను సాకుగా చూపి సర్కారు వారిపై జులుం ప్రదర్శించే ప్రయత్నం చేయడం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పుడు పోలీసు బలగాలను ముందుపెట్టడంతో గిరిజనులు మరింత ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ఇంటెలిజెన్స్ నిఘా వర్గాలు గిరిజన తండాలపై నిఘా వేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. స్పష్టమైన సమాచారం కోసం గ్రామస్తుల నుంచి పొరుగు గ్రామస్తుల నుంచి సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ తలనొప్పి ఇలా ఉంటే.. గిరిజనులు తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక మధనపడుతున్నారు.

**కేసులతో కట్టడి!**

ఇదిలా ఉండగా తమ గోడు ప్రతిపక్షాలకైనా చెప్పుకుందామనుకుంటే ఆ ప్రాంతంలో అలాంటి పరిస్థితులు లేవు. జరుగుతున్న పరిణామాలతో పోలీస్ శాఖ 144 సెక్షన్ అమలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలగకుండా నిషేధం ఆజ్ఞలు విధించింది. మనోవేదనకు గురవుతున్న గిరిజనులను పరామర్శించి మనోధైర్యాన్ని ఇవ్వడానికి ఇప్పుడు గ్రామాల్లోకి ఎవరు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ అధికారులు ఎమ్మెల్యేలు మంత్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్ప ఇతరులు ఎవరు గిరిజన గ్రామాల్లోకి వెళ్లలేని స్థితి ఏర్పడింది. గిరిజనులు ఏదైనా వారికే చెప్పుకోవాలి తప్ప ఇతరులకు చెప్పుకోలేని పరిస్థితి నెలకొంది. ఫార్మా కోసం భూములు ఇవ్వాలంటూ గత ఆరు నెలలుగా ఒత్తిడి చేసిన వారే ప్రజలతో రాజీ ప్రయత్నాలు సాగిస్తున్నారు. కానీ గిరిజనులు ససేమీరా అంటూ మొండి వైఖరితో ఫార్మకు భూములు ఇవ్వమని భీష్మించి కూర్చున్నారు. దీంతో అధికారుల్లో రాజకీయ నాయకుల్లో ప్రజాప్రతినిధుల్లో అసహనం ఏర్పడిందన్నది జగమెరిగిన సత్యం. ఇకపోతే అధికార పార్టీ ఈ దాడి సమస్యను ఒక్క దెబ్బకు రెండు పిట్టలా వాడుకుంటుంది. భూమిని ఇవ్వకుండా దాడికి పాల్పడిన రైతులను చిత్ర హింసలకు గురిచేసి భూములు ఇచ్చేయక తప్పని పరిస్థితి కల్పించడం, దాడులు ప్రేరేపించారని ప్రతిపక్ష పార్టీ నాయకులను అరెస్టు చేసి రాజకీయంగా లబ్ధి పొందే ప్రయత్నం లాంటి చర్యలు ముమ్మరంగా సాగిస్తున్నట్లు జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. లగచర్ల సంఘటన వెనుక కుట్ర చేశారని ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి, మాజీమంత్రి కేటీఆర్ పై అభియోగాలు మోపుతూ పోలీస్ శాఖ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. రేపు మాపో మాజీ మంత్రి కేటీఆర్ అరెస్ట్ అవుతారని వదంతులు వ్యాపిస్తున్నాయి. లగచర్ల సంఘటనపై సమాచారం తెలుసుకోవడానికి వెళ్ళిన ఎంపీ డీకే అరుణను పోలీసులు అడ్డుకున్నారు. నేరుగా గిరిజనులను కలిసి వారి బాగోగులను తెలుసుకోలేని పరిస్థితి అధికారంలో ఉన్న ఎంపీలకు ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు దాపురించింది. అంటే పరిస్థితి ఇక్కడ ఎంత తీవ్రంగా ఉందో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. కుట్ర దాడిలో భాగస్వాములు చేస్తూ 21 మందిని ఇప్పటికే పోలీసులు రిమాండ్ చేసి జైలుకు తరలించారు. ఇలా ఫార్మ కోసం అనుకూలంగా ప్రతి కూలంగా పనిచేసిన వారందరిపై కేసులు కావడం తో తమ సమస్య ఎవరికి చెప్పుకోవాలో తోచక ఈ తండావాసులు ఒంటరి వారైపో యారు. నిరక్షరాస్యులైన గిరిజనలు తమ గోడు ఎవరితో చెప్పుకో వాలో తోచక దిక్కుతోచని స్థితిలో కాలం గడుపుతున్నారు. కానీ రాష్ట్ర ప్రజలంతా లగచర్లలో ఏం జరుగుతుందోనని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ఎములాడలో ఎనుముల!

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభించారు రూ. 235 కోట్లతో 4 వేల 696 మిడ్ మానేరు రిజర్వాయర్ నిర్వాసితు లకు నిర్మించే ఇందిరమ్మ ఇళ్ల పనులకు భూమిపూజ చేశారు రూ.35 కోట్లతో చేపట్టే అన్నదాన సత్రం రూ.26 కోట్లతో నిర్మించిన ఎస్పీ భవనం వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా గల్ఫ్ దేశాల్లో మరణించిన 17 కుటుంబాలకు రూ.85 లక్షల పరిహారం పంపిణీ చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికిన మంత్రులు పొన్నం ప్రభాకర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు తుమ్మల నాగేశ్వరరావు కొండా సురేఖ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం కవంపల్లి సత్యనారాయణ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకుర్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్ డిజిపి జితేందర్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లా పోలీస్ సిబ్బంది అధికారులు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## షర్మిల ఛరిష్మా తగ్గిందా?

మొదటిపేజీ తరువాయి..

షర్మిల ఏరి కోరి నియమించిన అధికార ప్రతినిధులు కూడా ఆమె వైపు చూడటంలేదు. మిగిలిన వారంతా కూడా అప్పుడే షర్మిల ధోరణుల పట్ల అసంతృప్తిగా ఉన్నారనేగా దీన్ని అర్థం..!పైగా ఇండియా కూటమి వైపుగా జగన్ చూస్తున్న తరుణంలో,రానున్న రోజులలో రాజకీయాలు తమకు అనుకూలంగా మారుతాయని ఏపీ కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తున్న క్రమంలో షర్మిల మొత్తం రాజకీయ వాతావరణాన్ని నాశనం చేస్తున్నరంటూ సీనియర్ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షర్మిలకు సోదరుడికి మధ్య ఉంటే అది వేరేగా చూసుకోవాలని దానికి కాంగ్రెస్ ని వాడుకోవడం మంచిది కాదని మరికొందరు హితవు పలికారు. ఇంటిరచ్చను వేరే విధంగా చూసుకోవాలని అది కాంగ్రెస్ కు లాభం చేకూర్చేది కాదని కాంగ్రెస్ పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. కుదేలైన పార్టీని ముందుకు నడించాల్సిన భాధ్యత కలిగిన పదవిలో ఉన్న షర్మిల ఇలా కుటుంబ తగాదాల కోసం పార్టీని వాడుకోవటం ఎంత వరకు న్యాయం అంటూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరికొందరు ప్రశ్నిస్తున్నారు..?కాంగ్రెస్ పార్టీ పరంగా పిసిసిగా పగ్గాలు చేపట్టిన నాటినుండి షర్మిల నాయకత్వంలో పెద్దగా కార్యక్రమాలు లేవు..! కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే చర్యలు లేవనీ సామాజిక రాజకీయ మేధావులు విమర్శిస్తున్నారు. ఎన్డీఏ కూటమి అధికార టీడీపీ మీద విమర్శలు చేయాల్సింది పోయి..ఎంతసేపూ అధికారం కోల్పోయిన జగన్ మీద గురి పెడుతుంటే ఇదేమైన కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చే అంశమ అంటూ కాంగ్రెస్ నాయకులు ఆలోచనలో పడ్డారు. సొంత అజెండాతోనే షర్మిల ముందుకు సాగడం పట్ల కూడా ఆ పార్టీ పెద్దలు గట్టిగానే ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. ఏపీలో కాంగ్రెస్ బలోపేతం కాకపోగా కొత్త తలనొప్పులు తెస్తున్నట్లుగా ఉన్న షర్మిల వైఖరితో విసిగిన ఏఐసీసీ పెద్దలు ఆమెను తొందరలోనే పీసీసీ చీఫ్ పదవి నుంచి తప్పిస్తారు..?అంటూ రాష్ట్రంలో అంతర్గతంగా పెద్ద చర్చ జరుగుతుంది..టీడీపీతో కుమ్మక్కు అయి తన వ్యక్తిగత లెటర్స్ వారికి ఇచ్చి పూర్తిగా టీడీపీతో ఆమె ఉంటున్నారు అని కాంగ్రెస్ పెద్దలు ఒక నిర్ణయానికి వచ్చి ఒక కఠినమైన నిర్ణయం తీసుకుంటారు అని అంటున్నారు. దీంతో షర్మిలను తొందరలోనే తప్పిస్తారు అని ప్రచారం అయితే జోరుగా సాగుతోంది..! ఇప్పటివరకు పిసిసి షర్మిల ప్రకటించిన వివిధ విభాగాల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పదవులకు మాత్రమే పరిమితం కావడం..వీరికి తోడు అస్తవ్యస్తంగా సమన్వయకర్తల స్థానాల ప్రకటనతో.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ మరింత వేగంగా పతన స్థాయికి దిగజారిపోతుంది అంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు గగ్గోలు పెడుతున్నారు..ఇప్పటికైనా ఢిల్లీ అధిష్టానం స్పందించి,పిసిసి షర్మిల నియంత నిర్ణయాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ డక్ ఔట్ దిశ నుండి కాపాడాలంటూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక నేతలు వాపోతున్నారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdulapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLICATIONS Plot.no.108 shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/01957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త





# పెద్ద బొమ్మలాపురం చిన్న గుడిపాడు, గ్రామాలలో పొలం పిలుస్తుంది.





పెద్ద దోర్నాల  నీలగిరి వార్త నవంబర్ 20.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, పెద్ద బొమ్మలాపురం, చిన్న గుడిపాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ శనగ, మిరప, మినుము, జొన్న పంటలను సందర్శించడం జరిగింది అన్నారు. మినుము పంటలో ఆకు ముడత పురుగును గమనించడం జరిగిందన్నారు. ఈ పురుగు ఆకుల అంచుల ఎనుకకు ముడుచుకొని మెలికలు తిరిగి, గి డస బారి పోతాయి. ఆకుల అడుగు భాగము లోని ఈనెలు రక్తపు ఎరుపు రంగును పోలీ ఉంటాయి అని తెలిపారు. ఈ పురుగు నివారణకు ఏసీ ఫె ట్ 1 జిమ్ లేదా పి ప్రో నిల్ 2 ఎం.ఎల్. డైమెతోత్రి. 2 ఎం.ఎల్. లేదా తియోమెతోక్సమ్ %శీ%. 2 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి అని రైతులకు వివరించారు.మరియు మిరప పంటలో కొమ్మ ఎండు తెగులును గమనించడం జరిగిందన్నారు. ఈ తెగులు నివారణకు కాపర్ ఆక్స్ క్లోరైడ్ 3 మిల్లి గ్రామ్స్ లేక డిపె నాకా నా జో ల, %శీ%. 5 ఎం.ఎల్.ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు తెలియజేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం కింద మినుము రూ103/ మొక్కజొన్నకు ు రూ105/ జొన్నకు ు రూ60/ ఎండు మిరపకు రూ525/ వరికి ు రూ215/ శనగకు ు రూ368/ ఎకరానికి రైతులు పంటలకు బీమా సి.ఎస్.సి. సెంటర్ నందు నమోదు చేసుకోవాలని అన్నారు. నమోదుకు ఆఖరి తేదీ 15ు12ు2024 కావున రైతులు తప్పకుండా ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ. ఓ. చైతన్య కుమార్, వి.హెచ్. ఎ.నీలా నాయక్, వి.ఏ.ఏ. హరిజన నాయక్,రైతులు,వ్యవసాయ శాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# చోరీ జరిగిన బ్యాంకును సందర్శించిన సిపి



వర్ధన్నపేట నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎస్.బి.ఐ బ్యాంక్ సీనిఫక్కి లో జరిగిన భారీ చోరీ కి సంబంధించి దర్యాప్తు లో భాగంగా చోరీ జరిగిన సంఘటన స్థలాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా చోరీ జరిగిన తీరుపై పోలీస్ కమిషనర్ డీసీపీలు రాజామహేంద్ర నాయక్, షేక్ సలీమా, రవీందర్, క్రైం ఏసీపీ భోజరాజు, ఏసీపీ నర్సయ్య, ఇతర పోలీస్ అధికారులతో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

# వరంగల్ ఎమ్మార్వోను శాలువాతో సత్కారం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం వరంగల్ నగర ఎంఆర్ఓ ఇక్బాల్ని శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి అభివృద్ధి కమిటీ సభ్యులు గొంతి మోహన్ రెడ్డి లతో కలిసి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ గోవిందరాజస్వామి దేవస్థాన సర్వేనెంబర్15/2 .5 ఎకరాల 25 గుంటల భూమియందు అక్రమ నిర్మాణాల తొలగింపు మరియు అక్రమ కట్టడాల విషయములపై వినతిపత్రాన్ని సమర్పించడం జరిగినది .వరంగల్ ఎమ్మార్వో ఇక్బాల్ స్పందిస్తూ గతంలో 15/2 యందు సర్వే నిర్వహించడం జరిగినది దానికి సంబంధించిన పూర్తి ఆధారాలు అతి త్వరలో వెల్లడిస్తామని అన్యాక్రాంతమైన 5 ఎకరాల 25 గంటల భూమి త్వరలో గోవిందరాజస్వామి దేవాలయానికి వచ్చే విధంగా తప్పకుండా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. తదుపరి శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు వారియోగుల శ్రీనివాస స్వామి గొంతి మోహన్ రెడ్డి ఎమ్మార్వో ఇక్బాల్ శాలువతో ఘనంగా సన్మానించడం జరిగినది.

# రెండు రోజుల జాతీయ సదస్సు



## బ్రోచర్ ను ఆవిష్కరించిన ఉపకులపతి ప్రతాప్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాకతీయ విశ్వవిద్యాలయం సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగం అధ్వర్యంలో ఈ నెల 28, 29 తేదీలలో నిర్వహించనున్న రెండు రోజుల జాతీయ సదస్సుకు సంబందించిన బ్రోచర్ ను సదస్సు సంచాలకులు, విభాగధిపతి ఆచార్య తవుటం శ్రీనివాస్, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పెరటి మల్లారెడ్డితో కలిసి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు. గ్లోబలైజేషన్, డెవలప్మెంట్ అండ్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ : మ్యాపింగ్ ది ట్రాజెక్టరీస్ ఆఫ్ సోషల్ ఇన్స్టిట్యూషన్స్ అండ్ ప్రాసెస్సెస్ ఇన్ కాంటెంపరరీ ఇండియా అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించడం అభినందనీయమని ఉపకులపతి ప్రతాప్ రెడ్డి సదస్సు నిర్వాహకులను కొనియాడారు. కార్యక్రమంలో అకుట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మామిడాల ఇస్తారి,విభాగ అధ్యాపకులు డాక్టర్ మారోజు స్వర్ణలత,ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్ల రమేష్, అధ్యాపకులు డాక్టర్ కె సుభాష్, డాక్టర్ యస్ సాహితి,పూర్వ పరిశోధకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, డాక్టర్ సంగెం శ్రీనివాస్, డాక్టర్ కె శ్రవణ్ కుమార్, తిరుపతి పాల్గొన్నారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు

## విద్యార్థిని విద్యార్థుల విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం





పెద్ద దోర్నాల  నీదగిరి వార్త నవంబర్ 20.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, శాఖ దోర్నాల గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు గ్రంథ పాలకుడు దొండపాటి. వెంకట సుబ్బారెడ్డి సభాధ్యక్షులు ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగాబుధవారం జరిగినవి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దోర్నాల మేజర్ పంచాయతీ సర్పంచి చిత్తూరి.హారిక.మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ57 వ వారోత్సవాలను దోర్నాల గ్రంథాలయంలో ప్రతిరోజువిద్యార్థిని విద్యార్థుల చేత, క్విజ్,ఆటల పోటీలు,పాటల పోటీలు తదితర అంశములపై ఘనంగా నిర్వహించారన్నారు.దోర్నాల ఎస్ఐ వి.మహేష్.దోర్నాల మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సొంటి.వెంకట నారాయణరెడ్డి,ఎస్.బి.ఐ. బ్యాంకు మేనేజర్ సురేషు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ బాలకృష్ణ, ఏపీ టీ డబ్ల్యు ఆర్ఎస్ స్కూల్ ఉపాధ్యాయురాలు తులసి భాయ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పి.ఈ.టి ఉపాధ్యాయుడు లక్ష్మీ నాయక్ లు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కబాడీ, మ్యూజికల్ చైర్స్,కవితలు, యువతపై డ్రగ్స్ యొక్క అవగాహన గురించి ఎస్ ఐ. వి. మహేష్ తెలియజేశారు విద్యార్థిని విద్యార్థులకు మంచి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది..దేశ నాయకుల జీవిత చరిత్ర గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.మరియు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గురించి తెలిపారు. సభాధ్యక్షుడు గ్రంథ పాలకుడు, దొండపాటి. వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు.నవంబ ర్ 14 నుండి 19వ తేదీ వరకు విద్యార్థిని విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు, పాటల పోటీలు, వ్యాసరచన పోటీలు,దేశ నాయకుల జీవిత చరిత్ర గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశామన్నారు. గ్రంథాలయంలో మంచి పుస్తకాలు, భగవద్గీత,రామాయణము, కథల పుస్తకాలు ఉన్నవి వీటి ద్వారా విద్యార్థిని విద్యార్థులు చదివి మంచి విజ్ఞానాన్ని పొందాలన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధాన చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తదుపరి ఈ వారాంతంలో జరిగినటువంటి పోటీలలో గెలుపొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు,పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వర్ధన్నపేట నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాయపర్తి కాటన్ జిన్నింగ్ మిల్స్ లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం సందర్శించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు, రైస్ మిల్లులకు ఎంత ధాన్యం తరలించారని తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఏమన్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. ఎక్కడ కూడా తరువు కద్ద పేరిట కోతలు విధించకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అధికారం ఆదేశించారు. గన్ని బ్యాగుల కొరత నెలకొనకుండా చూడాలని నిర్దేశిత మిల్లులకు వెంటనే ధాన్యం తరలింపు కోసం లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికబద్ధం గా కృషి చేయాలని తెలిపారు. రైతులు నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్లో ట్యాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

పత్తి కనీస మద్దతు ధరకు కొనుగోలు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం శుద్ధి యంత్రాలను పరిశీలించి, అదనంగా శుద్ధి యంత్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కేంద్రాల వద్ద ఉన్న రైతులను కలిసి వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి కలెక్టర్ స్వయంగా తెలుసుకున్నారు. సన్నాలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు 2320 రూపాయల తో పాటు బోనస్రూపంలో ప్రభుత్వం 500 రూపాయలు చొప్పున చెల్లిస్తుందని తెలిపారు. యాసంగి సీజన్లో అందుబాటులో ఉండే సాగునీటి వసతికి అనుగుణంగా అధిక దిగుబడిని అందించే పంటలను మేలు రకానికి చెందిన వంగడాలను విత్తుకోవాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు సూచనలు తీసుకోవాలని తెలిపారు.కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి



సురేఖ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ , సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సంధ్యారాణి, డీసీ ఓ నీరజ, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ విజయాలు వివరించేందుకు కళాయాత్ర

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రజా పాలన ఏడాది పూర్తి చేసు కుంటున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలు ప్రజలకు వివరించేందు కు ప్రజాపాలన విజయోత్సవ కళా యాత్రను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు.బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజపాలన కళాయాత్ర వాహనాలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు నిర్వహణకు తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం ఎలాంటి డీవియేషన్ రాకుండా కళాయాత్ర కార్యక్రమాలు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ, మున్సిపల్ వార్డుల్లో విస్తృతంగా టీఎస్సెస్ కళాకారులు తమ ఆటా ....పాటలు, నాటికలు ద్వారా అవగాహన కల్పించడం ఈ కళా యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి రోజు మూడు గ్రామాల్లో ఆటపాటలు, నాటిక ప్రదర్శనలు నిర్వహించాలని అన్నారు. ఒక్కో కార్యక్రమం గంటన్నరకు తగ్గకుండా నిర్వహించల చాలని తెలిపారు. కార్యక్రమాలు ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ఆ ప్రకారమే ప్రదర్శనల ప్రణాళిక రూపొందించామని, ప్రణాళికలు ప్రకారం కళాయాత్ర నిర్వహించాలని సూచించారు.



ఈనెల 28వ తేదీన, డిసెంబర్ 3వ తేదీన రాష్ట్ర సాంస్కృతిక శాఖ నుంచి అంతాదుల నాగరాజు, ఆలేఖ్య కళా బృందాలచే జిల్లాలో భారీ కళా ప్రదర్శన కార్యక్రమం ఏర్పా టు చేయబోతున్నట్లు తెలిపారు. టీఎస్సెస్ కళాకారులు, గ్రామీణ ప్రజలను చైతన్యపరిచే విధంగా ప్రదర్శనలు అందించాలని, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చేరువ చేసే విధంగా కళా ప్రదర్శనలు జరగాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రాధాన్యంతో కూడిన షెడ్యూల్ ప్రకారం యాత్రలు కొనసాగాలని, ప్రజాపాలన కళా యాత్రలో ప్రజలు, అధికారులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాలను మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఏదేని అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఆర్వో ఆయుబ్ అలీ, టీఎస్సెస్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు పనులపై సమీక్షించిన నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో జనరల్ ఫండ్, సీఎం ఏ, తదితర పథకాల క్రింద అభివృద్ధి పనుల పురోగతిని మేయర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ మంగళవారం ముఖ్యమంత్రి నగర పర్యటనలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ అభివృద్ధి పనులకు రూ. 4170 కోట్లు, వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయుటకు రూ.187 కోట్లు నిధులు విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి హామీ నిధులు (సి ఎం ఏ), పట్టణ ప్రగతి, జీ



ఓ 65 కు సంబంధించి గతంలో నిధులు విడుదల చేయక పోవడం వల్ల అట్టి పనులు మధ్యలో నిలిచి పోయాయని, రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందున, అట్టి పనులలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈ లు మహేం దర్ శ్రీనివాస్ సంతోష్ బాబు డి ఈలు సారంగం కార్తీక్ రెడ్డి రవికిరణ్ రాజ్ కుమార్ ఏఈలు డిబిలు పాల్గొన్నారు.

# రోడ్ ప్రమాదంలో మృతి చెందిన ప్రభాకర్, మహేష్ల కుటుంబ సభ్యులను ఓదార్చిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

**మృతుల కుటుంబాలకు రూ. 10,000/- ఆర్థిక సాయం**





నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 20:
హవేలీ ఘనపూర్ మండలం ఫరీద్ పూర్ గ్రామ సమీపంలో మంగళవారం సాయంత్రం బైక్ అదుపు తప్పి జక్కన్నపేట గ్రామానికి చెందిన శీల ప్రభాకర్,మామిండ్ల మహేష్ అనే యువకులు మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మాదేవేందర్ రెడ్డి బుధవారం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ లో మృతదేహాలను సందర్శించారు.మృతి చెందిన యువకుల కుటుంబ సభ్యులను ఓదార్చారు.చిన్న వయసులో ఇద్దరు యువకులు మరణించడం చాలా బాధాకరమన్నారు. వీరి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.వీరి వెంట మెదక్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్,మున్సిపల్ కౌన్సిలర్ మామిళ్ళ.ఆంజనేయులు, జక్కన్నపేట మాజీ సర్పంచ్.చామంతుల సత్యనారాయణ,నాయకులు కార్యకర్తలతో పాటు తదితరులు ఉన్నారు.

# నేడు మెదక్ నియోజక వర్గంలో యువసేన లీలా గ్రూప్ చైర్మన్ డా.మోహన్ నాయక్ పర్యటన



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 20:
నేడు ఉదయం 11.30 గంటలకు డాక్టర్ మోహన్ నాయక్ రామాయంపేటకు విచ్చేస్తున్నారు.అక్కడి నుండి నిజాంపేట్ మండలం బజరాజ్ పల్లి చెందిన సుంచు వారి కమల పెళ్లికి ఎర్రం విట్టల్ ఫంక్షన్ హాల్ రామయంపేట్లో జరుగుచున్నవి కావున వారికి క్రిస్టియన్ పద్ధతి ప్రకారం పుస్తెమట్టేలు అందజేస్తారు. రామాయంపేట నుండి మధ్యాహ్నం 1-00 గంటలకు హవేలి ఘనపూర్ మండలం కొచ్చేరు తాండకు చెందిన జమిలి నిన్న రాత్రి మర ణించడం జరిగింది.వారి కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తారు. అక్కడి నుండి.2 గంటలకు నిజాంపేట్ మండలం తిప్పనగుల్ల గ్రామం బొమ్మ బాలమల్లు 20 రోజుల క్రితం చెరువులో పడి మరణించాడు. కావున వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తారు. నిజాంపేట్ నుండి మన రామాయంపేట పట్టణానికి చెందిన రొయ్యల హరిప్రసాద్ ప్రమాదస్వాతు యాక్సిడెంట్ కి గురి అయ్యారు.ఈ విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ సిద్దిపేట సురక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రొయ్యల హరిప్రసాద్ ని పరామర్శిస్తారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతంగా చేయాలి

**- డిసిఓ రామ్మోహన్**

**- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
వడ్ల కొనుగోలు అయినా మూడు నాలుగు రోజులలో డబ్బులు రైతుల అకౌంట్లో పడటంతో జిల్లాలోని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కామారెడ్డి జిల్లా డిసిఓ రామ్మోహన్ అన్నారు. బుధవారం జిల్లాలోని రాజంపేట మండలం కొండాపూర్ సొసైటీ పరిధిలోని కొండాపూర్ ఎల్లారెడ్డిపల్లి, సిద్ధాపూర్ సొసైటీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. వడ్లను తమ శాతం చూసి కొనుగోలను వేగవంతం చేయాలని సొసైటీ కార్యదర్శులకు సూచించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం దాన్యం కొనుగోలు కొద్దిగా ఆలస్యమైనా గత సంవత్సరం ఈ సమయానికి కొనుగోలు చేసిన దానికంటే ఎక్కువగానే వాళ్లను కొనుగోలు చేయడం జరిగిందని దాంతో పాటు డబ్బులను సైతం వేయడం జరిగిందన్నారు. సన్నం వడ్లకు బోనస్ సైతం ఇప్పటివరకు 50 శాతం వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సొసైటీల కార్యదర్శులు రైతులు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ ట్రెజరీలో కార్యాలయంలో అక్రమ వసూళ్లపై ఫిర్యాదు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా ట్రెజరీ కార్యాలయంలో అక్రమ వసూళ్లు శోచనీయమని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అనిల్ అన్నారు. ఈ మేరకు బుధవారం ట్రెజరీ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెన్షన్ ప్రపోజల్స్ కోసం ట్రెజరీలో రిటైర్డ్ ఉద్యోగుల నుంచి డబ్బులు డిమాండ్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. 2024 డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు ట్రెజరీ ఐడీ కేటాయించేందుకు సైతం డబ్బులు డిమాండ్ చేయడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం, జిల్లా ఉపాధ్యక్షురాలు నళినీ దేవి, ఫెడరేషన్ సలహాదారు అంజయ్య పాల్గొన్నారు.



# ప్రజలు ఎవరు కూడా మీడియా,సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు

**జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 20:
మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలో మీడియా,సోషల్ మీడియాలో వస్తున్న చనిపోయిన వ్యక్తి పై ఎఫ్ ఐ ఆర్ నమోదు అనే అంశం యొక్క వివరాలను వెల్లడిస్తూ నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన భూ వివాదం విషయంలో తేదీ:23.09.2024 నాడు ఫిర్యాదు దారుడు ఇమ్మడి శ్రీనివాస్ ఫిర్యాదు ఇవ్వగా నలుగురు వ్యక్తులపై క్రైమ్ నెంబర్ 242/2024 %బ/ం% 329(3),324(4), ఆర్ డబ్ల్యు 3(5) బి.ఎన్.ఎస్ ఆఫ్ నర్సాపూర్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగినది.ఏదైనా ఫిర్యాదు వస్తే చట్ట ప్రకారం మొదటగా ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత ఆ కేసుకు సంబందిం చి పూర్తి విచారణ చేపట్టిన తర్వాత ఆ కేసుకు సంబందించి మా విచారణలో భాగంగా అట్టి సంఘటనతో సంబందం ఉన్న వారిని బాద్యులుగా చేసి మిగతా వారిని అనగా అట్టి సంఘట నతో సంబందం లేని వారిని కేసు నుండి తొలగించడం జరుగుతుంది.ఈ కేసులో కూడా అట్టి కేసుకు సంబందిం చి ఫిర్యాదులో ఉన్న వ్యక్తి పాత్లోత్ విఠల్ కేసు కాక ముందే మరణించినాడని మా విచారణలో తెలగానే ఈ కేసు నుండి అట్టి వ్యక్తి పేరును కేసు నుండి తొలగించనైనది.ఈ మద్యనే అనగా తేదీ:08.11.2024 నాడు ఇదే కేసుకు సంబందించి మళ్ళీ భూ వివాదం జరగగా మళ్ళీ నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా క్రైమ్ నెంబర్ 292/2024 %బ/ం 329(3),324(4),352,351(2) =/ఒ% 3(5) బి.ఎన్.ఎస్ ఆఫ్ నర్సాపూర్ గా కేసు నమోదు చేయడం జరిగినది.ఇట్టి విషయంలో మళ్ళీ కేసు నమోదు కావడంతో ఒక వర్గం వారు పోలీస్ వారిని అబాసుపాలు చేసేలా మీడియా,సోషల్ మీడియాలో చనిపోయిన వ్యక్తి పై ఎఫ్ఐఆర్ నమోదు అని తప్పుడు ప్రచారం చేస్తూ వార్తలు రావడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని ఈ విషయంలో పోలీస్ వారిది ఎలాంటి తప్పు లేదని ఫిర్యాదుదారుడు ఇచ్చిన ఫిర్యాదులో చనిపోయిన వ్యక్తి పేరు ఉన్నదని అది మా విచారణలో అతడు చనిపోయాడని తెలవగానే అట్టి వ్యక్తి పేరును కేసు నుండి తొలగించడం జరిగిందని అన్నారు.ఈ కేసుకు సంబందించి ఎవరైనా తప్పుడు ప్రచారాలు చేసే వారి పై పూర్తి విచారణ చేపట్టి అందుకు కారణం అయిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు. ప్రజలు ఎవరు కూడా మీడియా, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని పోలీస్ శాఖా ఎల్లప్పుడూ చట్ట ప్రకారం నడుచుకుంటుందని బాదితులకు అండగా ఉంటుందని అన్నారు.

# పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ చూపాలి

**చదువుకునే సమయ%శీ%లో చెడు అలవాట్లకు బానిస కావొద్దు,అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు**

**గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పిల్లలకి తెలిసి ఉండాలి**

**జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 20:
మెదక్ జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా చేగుంట కేజీబీవీ మెదక్ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజీలో షి టీమ్ మరియు భరోసా సెంటర్ వారి ఆధ్వర్యంలో పిల్లలకి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ ఫోక్సో చట్టము గురించి వివరించడం జరిగింది. భరోసా కేంద్రం అందిస్తున్న సేవల గురించి వివరించడం జరిగింది. పిల్లలకు ఆపద వచ్చినపుడు హెల్ప్ లైన్ నంబర్స్ డయల్ 100, 1098 ని సంప్రదించాలని తెలియజేసారు.అలాగే విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాల గురించి,భరోసా మరియు షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, ర్యాగింగ్/ ఈవ్ టీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది అని వివరించడం జరిగినది.మెదక్ జిల్లా భరోసా,షీటీమ్ ఆడపిల్లలు,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని బాలికలు మహిళల భద్రత మా ముఖ్య బాద్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు,ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవ డం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలకం కష్టపడే తత్వం, కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని స్కూల్లో, కాలేజీలలో,అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లు అయితే వెంటనే సమాచారం అందించాలని సూచించారు.విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అని ఎవరైనా కొత్త వ్యక్తులు చెప్పే మాయమాటలకు మోసపోవద్దని, సూచించారు. ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, ఫోక్సో చట్టాల గురించి బాల్య వివాహాల గురించి,మానవ అక్రమ రవాణా,బాలలను అక్రమ దత్తత లాంటివి చేయకూడదని ఇలాంటి అక్రమ రవాణాలు జరిగినట్టు మీకు దృష్టికి వస్తే వెంటనే మెదక్ జిల్లా షీటీమ్ నెంబర్ 8712657963 నెంబర్ కు, లేదా డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

అలాగే భరోసా సెంటర్, షీటీమ్స్ బృందాలు బాలికల మహిళల విద్యార్థుల భద్రత, రక్షణ కొరకు పనిచేస్తున్నాయని, ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేసిన, మానసికంగా, శారీరకంగా హింసించిన, సోషల్ మీడియాలో ఫోటోలను మార్చి వేధింపులకు గురిచేసిన వారి వివరాలను షిటీమ్ పోలీసులకు సమాచారం ఇస్తే ఆకతాయిలను పట్టుకొని వారు మైనర్ గా ఉంటే కౌన్సిలింగ్ ఇవ్వడం,మేజర్ గా అయితే కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ శ్రీవాని,సోషల్ వెల్ఫేర్ కాలేజి సిబ్బంది భరోసా సెంటర్ కోఆర్డినేటర్ సౌమ్య,ఎస్.ఐ రాజయ్య,ఏఎస్ఐ భారతి,ఏఎస్ఐ రుక్సాన విద్యార్థులు పాల్గొన్నారు.

# రూం టు రీడ్ సంస్థ గ్రంధాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ శివ లింగం



జహీరాబాద్ నీలగిరి వార్త 20:
జహీరాబాద్ మండలంలోని మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, అర్జున్ నాయక్ తండాలో బుధవారం రూం టు రీడ్ సంస్థ గ్రంధాలయ ప్రారంభోత్సవంలో జహీరాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.శివలింగం, మండల విద్యాశాఖధికారి, బస్వరాజు, పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రూం టు రీడ్ స్టేట్ మేనేజర్ చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. రూమ్ టు రీడ్ గ్రంధాలయానికి సంబంధించి ఇన్స్ట్రక్షన్ ప్రోగ్రాం కి సంబంధించి ఈ రెండు కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా సద్వినియోగం చేసుకునేలా పుస్తకాలను వినియోగించుకోవాలని సీఐ శివలింగం తెలిపారు. మండల విద్యాశాఖధికారి, బస్వరాజు కార్యక్రమంను ఉద్దేశించి ఇంస్ట్రక్షన్స్ లో భాగంగా ఒకటవ తరగతి పిల్లల పైన ఎక్కువ దృష్టి పెట్టాలని అందుకు తోడుగా లైబ్రరీ పుస్తకాలను కూడా వాడుకోవాలని చెప్పారు. గ్రంధాలయం యొక్క ప్రాముఖ్యతను వాటి నిర్వహణ గురించి చర్చిస్తూ ప్రతి రోజు పిల్లలు టైం టేబుల్ ప్రకారంగా గ్రంథాలయ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇంస్ట్రక్షన్స్, లైబ్రరీ కి సంబంధించిన మెటీరియల్స్ గురించి డీ కోటబుల్ బుక్స్ ఒకటవ తరగతి




చదువుతున్న విద్యార్థులు ఎంతో ఉపయోగ పడుతుందని పుస్తకాలు పంపిణీ వినియోగం గురించి చెప్పడం జరిగింది. చిన్నారులు నాటకీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా అందించిన డీ కోటబుల్ బుక్స్ మరియు పేరెంట్స్ క్యాలెండర్ ని ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇందులో భాగంగా జహీరాబాద్ పట్టణ సీఐ ఏ.శివ లింగం, ఎంఈఓ బసవరాజు, పాఠశాల హై స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం బాల గోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు జి.రమేష్, అపరంజిత, అంగన్వాడీ ఉపాధ్యారాలు సోని బాయి, రూమ్ టు రీడ్ లిటరసీ ఫెసిలిటేటర్ రవి, విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

# సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి






జహీరాబాద్ నీలగిరి వార్త 20:
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మల్లె చెట్టు చౌరస్తాలోని మున్సిపల్ కాంప్లెక్స్లో మున్సిపల్ కాంప్లెక్స్ లో సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి వర్యులు పొన్నం.ప్రభాకర్, సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డిలతో కలిసి మంగళవారం ప్రారంభించారు. దీనిలోభాగంగా ఈ సెట్విన్ శిక్షణ కేంద్రంలో కుట్టు మిషన్ సెంటర్, బ్యూటిషన్ సెంటర్, కంప్యూటర్ ల్యాబ్, ఐటిఐ మెకానిక్స్ సంబంధిత కోర్సుల విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఇంట్లోనే కూర్చొని ఆదాయం పెంచుకోవడానికి శిక్షణ కేంద్రాల ద్వారా వివిధ రకాల శిక్షణ ఇస్తున్నట్లుతెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. నిరుద్యోగ యువతి, యువకులు ఈ శిక్షణ కేంద్రంలో అందించబడుతున్న వృత్తివిద్య కోర్సులను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలుపొందాలని వారు పేర్కొన్నారు.

# పలు వేడుకలలో పాల్గొన్న టిజిఐడిసి మాజీ చైర్మన్ తన్వీర్





జహీరాబాద్ నీలగిరి వార్త 20:
ఝరాసంగం మండలంలో బుధవారం జరిగిన పలు వేడుకలలో టిజిఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ పాల్గొన్నారు. ముందుగా తుమ్మనపల్లి గ్రామా కాంగ్రెస్ నాయకుడు నవాజ్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మర్పల్లి మండల్ పట్లూర్ గ్రామంలో ఝరాసంగం వాస్తవ్యులు గౌరీశంకర్ కోడలి సారీ ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ వేడుకలో వారితోపాటు యువ నాయకులు బిజీ సందీప్, గోవర్ధన్ రెడ్డి, ఎండీ.నవీద్, ఎండీ.సమీ, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్పైరి డేట్ అయిపోయిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్న మణికంఠ ఏజెన్సీ పై కేసు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్లలో గడువు ముగిసిన ఆహార పదార్థాలు(చిప్స్) ఇతర పదార్థాలు) విక్రయిస్తున్న ఏజెన్సీ పై కేసు నమోదు చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మణికంఠ ఏజెన్సీ లో గడువు తేదీ ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారని సమాచారం మేరకు ఫుడ్ ఇన్స్పెక్టర్ అనుష తనిఖీ చేశారు ఏజెన్సీ నుంచి 6100 విలువైన ఆహార పదార్థాలు సీజ్ చేశారు అని తెలిపారు.

## పర్మిషన్లు తీసుకోరు ఏకంగా 8 అంతస్తులు

**కమీషనర్ గారు మీ ఆదేశాలు గాలికేనా**

**పట్టించు కోని టౌన్ ప్లానింగ్ అధికారులు**

**అంతా చైన్ మైన్ల దే రాజ్యం**




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిళ్ళలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు వెలిస్తున్నా మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యహరిస్తున్నారు. అని స్థానికులు వాపోతున్నారు.ఎందుకంటే లంచాల కు అలవాటు పడి పర్మిషన్లు అక్రమ నిర్మాణాలు ఇబ్బడి దిబ్బడిగా వెలుస్తున్నాయని స్థానికులు అనుకుంటున్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ సర్కిల్ దగ్గర ఓ బిల్డర్ ఏకంగా 100 గజాలలో 8 అంతస్తులు నిర్మించడం దాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం, విశేషం అనుకుంటున్నారు. సెట్ బాక్స్ లు లేవు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాద్యులు ఈ సర్కిళ్ళ లో అంతా చైనమైన్ల దే రాజ్యం అవడం బిల్డర్ల తో కుమ్మక్కై వారు ఎంత చెబితే అంత ఫ్లోర్ చొప్పున మాట్లాడుకోవడం పరిపాటి అయిందని స్థానికులు అనకుం టున్నారు. ఇప్పటికైనా జోనల్ కమీషనర్ పట్టించు కొని కింది . అధికారులను తగిన చర్యలు తీసుకోవాలని అలాగే ఇట్టి అక్రమ నిర్మాణాన్ని, బిల్టర్ పై తగిన చర్యలు తీసుకో వాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రజా పాలన ప్రచార కళా యాత్ర కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. వికారాబాద్ జిల్లాలో మంగళవారము నుండి ప్రజా పాలన-విజయోత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్న సందర్భంగా ఈ విజయోత్సవాలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ జెండా ఊపి ప్రజా పాలన విజయోత్సవాల ప్రచార కళా యాత్ర వాహనమును ప్రారంభించారు. విజయోత్సవాలలో భాగంగా జిల్లాలోని తెలంగాణ సాంస్కృతిక కళాకారులు నేటి నుంచి డిసెంబర్ 7 వరకు ప్రతిరోజు 3 మేజర్ గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలు కళా ప్రదర్శనల ద్వారా ప్రచారం నిర్వహిస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ, మున్సిపల్ వార్డుల్లో విస్తృతంగా టీఎస్సెస్ కళాకారులు తమ ఆటా పాటలు, ద్వారా అవగాహన కల్పించడం ఈ కళా యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ విజయోత్సవ కళా యాత్ర ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లా లో కళాకారులు ప్రభుత్వం అమలు జరుపుతున్న పథకాలపై పాటలు పాడుతూ ప్రజా కళా యాత్రను ముందుకు తీసుకువెళ్లారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎ.చెన్నమ్మ , సహాయ పౌర సంబంధాల అధికారి ప్రభాకర్, డి డబ్ల్యు ఓ కృష్ణవేణి, సాంస్కృతిక శాఖ కళాకారుల బృందం, జిల్లా పౌర సంబంధాల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాధ బిక్ష కార్యక్రమం ప్రారంభం



నీలగిరి వార్త హైదరాబాద్

మొగుల్లపల్లి యువ సేన ఆధ్వర్యంలో శ్రీ దాస ఆంజనేయ స్వామి దేవాలయం నాగేశ్వర్ రావు నగర్ కాలనీ రోడ్ నంబర్ 6 రామలింగేశ్వర కాలనీ ఖమన్ దగ్గర 21.11.2024 నుండి 31.12.2024 వరకు మండల కాలం 41రోజులు గత 15 సం ల నుండి దాతల సహకారంతో నిర్వహిస్తున్నము అని జాతీయ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు డాక్టర్ ఉపేందర్ గుప్తా స్వామి తెలియజేయడం జరిగింది.

## కాజిపల్లిలో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలు

**పాల్గొన్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తేదీ 19 నవంబర్ 2024 రోజున భీమారం మండలం కాజిపల్లి గ్రామంలో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరై మాట్లాడుతూ సహకార సంఘాలు హక్కుల సాధనకు ప్రామాణికాలు అని అన్నారు. సహకార సంఘాలు సంఘటితమై అభివృద్ధి దిశగా పయనించాలని అన్నారు. జిల్లా సహకార అధికారి బి సంజీవరెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఈర్ల శంకర్ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం గౌరవ అధ్యక్షులు సందన వేణి మహేంద్ర నాథ్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంలో విద్యా వైద్యం ఉచితంగా ఇవ్వాలని అన్నారు రాష్ట్ర గౌరవ సలహాదారులు భేరి రామ చందర్ యాదవ్ మాట్లాడుతూ సహకార సంఘాలు సంఘటితమై సంఘంలోని సభ్యులందరూ అభివృద్ధి దిశగా నడవాలని ప్రభుత్వాలు గొర్రెలు మేకలు ఆవులు బర్రెలు సబ్సిడీ ద్వారా సంఘాల బంధించి ప్రమాదం శాతం పశువులు మరణిస్తే వాటికి ప్రభుత్వాలు నష్టపరిహారము చెల్లించాలని వాళ్లని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు సంఘ సభ్యులు ఐక్యమత్యమే మహాబలం ఐక్యమత్యంతో విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో ప్రభుత్వాలు అవకాశాలు కల్పించాలి అని అన్నారు అప్పుడే వెనుకబడిన వర్గాలు అభివృద్ధి జరుగుతుంది అని అన్నారు వన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి హాజరై ఏడు రంగుల జెండా ఎగరవేసి సహకార గీతం లో పాల్గొని అనంతరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో దుప్పట్లు చీరలు అవార్డ్స్ సర్టిఫికెట్లు అందజేశారు. సహకార సంఘాల బలోపేతం చేసిన సొసైటీ అధ్యక్షులకు అవార్డ్స్ ప్రశంస పత్రాలు మరియు బతుకమ్మ మహిళలకు చీరల పంపిణీ, మరియు అవార్డ్స్ వృద్ధులకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు బత్తుల శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర సలహాదారు బేరి రామచందర్ యాదవ్, అందెల కుమార్ యాదవ్ అక్కల మధుకర్ యాదవ్

భీమారం మండల నాయకులు కట్కూరి ప్రకాశ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి భూక్య తిరుమల లక్ష్మణ్ పున్నం సంఘం నాయకులు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మండే మల్లేష్ యాదవ్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ గౌరవ అధ్యక్షులు వేల్పుల పర్వతాలు యాదవ్ గాదన వేణి మహేష్ యాదవ్ పల్లంలో సదానందం యాదవ్ గట్టు మహేష్ యాదవ్ సత్తన్న యాదవ్ కాటవీన మహేష్ యాదవ్ కనగంటి సంపత్ యాదవ్ చిర్రం పోచన్న కొమ్ము రాజశేఖర యాదవ్ మహేందర్ యాదవ్ అన్న మల్లేష్ ముదిగిరి కొమురయ్య గట్టన్న యాదవ్ పాల్గొన్నారు.

## పక్కకు ఒరిగిన బిల్డింగ్ కూల్చివేత

**50 గజాలలో 5 అంతస్తుల బిల్డింగ్**

**విచ్చలవిడిగా పర్మిషన్లు**

**అవినీతి లో మునిగిన టౌన్ ప్లానింగ్ అధికారులు**

**సర్కిళ్ళ లో అంతా చైన్ మైన్ల దే రాజ్యం**

**పలుమార్లు వచ్చిన పట్టించు కొని టౌన్ ప్లానింగ్ అధికారులు**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కొండాపూర్ డివిజన్లో సిద్ధిక్‌నగర్‌లో ఒరిగిపోయిన బిల్డింగ్‌ను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు చుట్టు పక్కల భవనాలకు ఎటువంటి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.హైడ్రాలిక్ జాక్ క్రషర్‌తో సిద్ధిక్ నగర్‌లో ఒరిగిపోయిన భవనాన్ని జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేస్తూ చుట్టుపక్కల భవనాలకు ఎటువంటి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. హైడ్రా బాహుబలి జాక్ క్రషర్‌తో అధికారులు భవనాన్ని కూల్చివేశారు అయితే పక్కనే మరో వ్యక్తి 150 గజాలలో నిర్మాణం చేపట్టిందుకు పెద్ద పెద్ద గుంతలు తీయడంతో ఈ భవనం గత రాత్రిఒక్కసారిగా పక్కకు ఒరగడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. బిల్డింగ్‌లో ఉన్నవారిని ఖాళీ చేయించి కూల్చివేతల ప్రక్రియను మొదలుపెట్టారు గతంలో టౌన్‌ప్లానింగ్ అధికారుకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు లంచాలకు అలవాటు పడడం అంతా సర్కిళ్ళలో చైను మైన్ల దే రాజ్యం అవడం ఏ సి పి స్థాయి వాళ్ళు పర్యవేక్షణ లేక పోవడం పరిపాటి అయింది.50 గజాల్లో ఐదు అంతస్తుల్లో భవనం నిర్మించడంపై జీహెచ్ఎంసీ సీరియస్ అయ్యింది 6 పిల్లర్లు డ్యామేజ్ అయినట్లు ఇంజనీరింగ్ నిపుణులు గుర్తించారు .సెట్ బ్యాక్ లేకుండా పిల్లర్లు తవ్వడం వల్లే పక్కనే ఉన్న ఐదంతస్తుల భవనం ఒరిగినట్లు నిర్ధారించారు. అనుమతి లేకుండా సెల్లార్ తవ్విన యజమానిపై కేసు నమోదు చేయాలని ఒరిగినబిల్డింగ్ ఓనర్‌మాకు న్యాయం చేయండని అధికారులు ను కోరారు. కాగా.బిల్డింగ్ ఒరిగిపోవడంపై భవన యజమాని స్వప్న మాట్లాడుతూ పక్కన కొత్త నిర్మాణం చేసేవాళ్ళు సరిగా పిల్లర్ గుంతలు తీయకపోవడంతో మా బిల్డింగ్ కుంగిపోయిందన్నారు అధికారులు మాత్రం తమ బిల్డింగ్ కూల్చే ముందు మాకు న్యాయం చేసిన తర్వాత మా బిల్డింగ్ కూల్చాలని అధికారులను కోరారు ఊర్లో ఉన్న ఆస్తులు అమ్ముకుని ఇక్కడ ఈ బిల్డింగ్ కట్టుకున్నాము పక్కన కన్‌స్ట్రక్షన్ వాళ్ళు చేసే తప్పు వల్ల మా బిల్డింగ్ కూలుస్తున్నారు అంటూ స్వప్న ఆవేదన వ్యక్తం చేశారు.ఇటువంటి పర్మీషన్లు ఇచ్చిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## అధికారుల నిర్లక్ష్యం వలన పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న అక్రమ కట్టడాలు

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

నాణ్యత లేకుండా ఇష్ట రాజ్యాంగ భవనాలను నిర్మించి అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అక్రమార్కులను, అవినీతిని ప్రోత్సహిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ రవి కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం, అవినీతి వలన రోజుకు కొన్ని వందల అక్రమ కట్టడాలు నిర్మించి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా ఐదు, ఆరు అంతస్తుల భవనాల కట్టి వ్యాపారాలు చేస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న వ్యక్తుల తీరును ఖండిస్తూ ఈరోజు కొండాపూర్ డివిజన్ అంజయ్య నగర్ లో ఓ ఇంటి యజమాని జిహెచ్ ఎం సి శాఖ నుండి పర్మిషన్స్ లేకుండా 50 గజాలలో ఐదంతస్తుల భవనాన్ని నిర్మించి పెను ప్రమాదాన్ని సృష్టించాడని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండాపూర్ అంజయ్య నగర్లో టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండల తో చిన్నచిన్న ఖాళీ స్థలాలలో బౌల అంతస్తుల భవనాలను నిర్మించి హాస్టల్స్, హోటల్స్ లకు రెంటుకిచ్చి డబ్బు గడిస్తున్నారని తెలుపుతూ ఈరోజు జరిగిన సంఘటన చూస్తే అందరికీ అర్థమైతుందని తెలుపుతూ ఇలా పర్మిషన్ లేకుండా భవనాలు నిర్మించడం వలన జిహెచ్ఎంసి శాఖకు రెవెన్యూ తగ్గిపోయి తద్వారా ఆ ప్రాంతంలో సరిపడా రోడ్లు లేక, సరైన డ్రైనేజీ లేక ఎన్నో సంవత్సరాల నుండి స్థానికంగా ఉంటున్న ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇకనుండి అయినా జిహెచ్ఎంసి అధికారులు గానీ టౌన్ ప్లానింగ్ అధికారులు గానీ ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని నీతి, నిజాయితీతో పనిచేసి పర్మిషన్స్ ఇవ్వాలని కోరారు, ప్రమాదవశాత్తు భవనం క్రిందకు కృంగి విరిగిపడితే ఎంతోమంది ప్రాణాలను కోల్పోతుంటిమి దేవుడి దయతో ఏలాంటి ప్రాణ నష్టం జరగలేదు కాబట్టి అందరం ఊపిరి పీల్చుకున్నామని, ఇకనైనా హైడ్రా అధికారులు అక్రమ కట్టడాలను, నాణ్యత లేకుండా నిర్మించిన భవనాలను గుర్తించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులను, హైడ్రా కమిషనర్ ని కోరారు, ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆంజనేయులు సాగర్, సంతోష్, మన్యంకొండ, సరోజ రెడ్డి, మహేష్ ,మరియు బస్తీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నీ ఆకస్మిక తనిఖీ చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి. అక్కడ రోగులతో మాట్లాడి మౌలిక సదుపాయాల గురించి, వైద్య సేవల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి రోగులు, ప్రజలు చెప్పిన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి త్వరిత గతిన సమస్యల పరిష్కారం కావాలని సూచించడం జరిగింది.



## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ..యలమంచి ఉదయ్ కిరణ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త,

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ - మియాపూర్ ప్రధాన కార్యదర్శి అతని కలిసి బృందం భోకర్ నియోజకవర్గం-ముదే[illegible]డ్‌లో మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం మరియు పోల్ మేనేజ్‌మెంట్‌లో పాల్గొన్నానీ కాంగ్రెస్ అధిష్టానం ఆహ్వానం మేరకు 5 రోజులు మహారాష్ట్ర లోని బోకర్ లోని వివిధ పోలింగ్ బూత్స్ సందర్శించి అక్కడ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు మరియు పార్టీ బలోపేతనానికి కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా ప్రతి ఓటరుకు కాంగ్రెస్ పార్టీ పథకాలు, పోలింగ్ ఎలా నిర్వహించాలో బూత్ ఏజెంట్లకు పలు సూచనలు చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మరియు కైలా శ్రీనివాసరావు**



నీలగిరి వార్త,

కామారెడ్డి నియోజకవర్గనికి చెందిన పలువురు లబ్దిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ మరియు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు గుప్తా పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ధనపాల్

**సూర్యనారాయణ గుప్త**



నీలగిరి వార్త నిజాంబాద్:-

వడ్డీ వ్యాపారస్థుల వేధింపులు భరించలేక ఇటీవల బాసర గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న తండ్రి వేణు, కూతురు అపర్ణ కుటుంబాన్ని పరామర్శించి బాధితురాలు అనురాధ కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చిన నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ.

## పిట్లం మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమాకమైన గంగా ప్రవీణ్ గుప్తాని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కైలాస్ శ్రీనివాస్ రావ్ గుప్త నియామకం చేసిన గౌరవ జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీకాంత్ రావుకు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

# ముఖ్యమంత్రికి జ్ఞాపికను అందించిన దేవరకొండ మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఆదేశానుసారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఇందిరా ఫెలో ముఖాముఖీ కార్యక్రమంలో బుధవారం శక్తి అభియాన్ జ్ఞాపికను మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి అందించారు. భారత మాజీ ప్రధాని. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న ఇందిరా ఫెలో సభ్యులతో జరిగిన ముఖాముఖీ సమావేసానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమీ పాల్గొని ముఖ్యమంత్రి కి శక్తి అభియాన్ కార్యక్రమం గురించి వివరించి జ్ఞాపికను అందించారు.

# శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయల ఆధ్వర్యంలో ఆశీర్వచన పత్రం

**నూతన వధూవరులను ఆశీర్వదించి ఆశీర్వచన పత్రం అందజేత**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన వనం పర్వతాలు పద్మల కుమారుడి వివాహ మహెూత్సవం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఆశీర్వచన పత్రాలను కళ్యాణ వేదికలో నూతన వధూవరులకు అందించారు. ఈ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ మాట్లాడుతూ నూతన వధూవరులకు శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆశీస్సులు వచనాలు ఎల్లప్పుడూ ఉండాలని నూతన వధూవరులు కలకాలం సుఖసంతోషాలతో జీవితం గడపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనం జగదీశ్వర్, సుజాత, గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు, పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి ముశిని అంజన్, వనం పర్వతాలు పద్మ, వనం యాదయ్య, మాకం చంద్రమౌళి, కర్నాటి వెంకటేశ్వర్లు , పులిజాల వెంకటేశ్వర్లు, వనం మమత, చిలుకూరి వెంకటేశ్వర్లు ,పున్న వెంకటేష్ నేత, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అభిషేకాలు

**అంగరంగ వైభవంగా స్వాములచే అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలాధారణగా వించిన స్వాములచే భక్తులచే బుధవారం అంగరంగ వైభవంగా దేవాలయంలో స్వామివారికి అభిషేకాలను నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు పెండెకార్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం తెల్లవారుజామున మూలవిరాట్ కు అభిషేకాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఉత్సవ విగ్రహానికి అయ్యప్ప స్వాములు భక్తులచే భజనలు కీర్తనలతో పంచామృత అభిషేకాలు నిర్వహించినట్లు తెలిపారు. మాలాధారణ గావించిన భక్తులు అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న స్వాములకు తీర్థప్రసాదాలు అందించినట్లు తెలిపారు.

# విశాలక్ష్మి భౌతికాయనికి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే తెల్లం

భద్రాచలం నీలగిరి వార్త:



స్థానిక పాత్రికేయులు రేపాక రామారావు, టిఆర్ఎస్ పట్టణ కో కన్వీనర్ రేపాక పూర్ణల మాతృమూర్తి విశాలక్ష్మి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బుధవారం ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, తాంద్ర వెంకట రమణారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వామపక్ష నేతలతో కలిసి లగచర్ల పర్యటన

**భాధిత రైతులకు అండగా నిలుస్తాము**

**విదేశీ సంస్థలకు భూములప్పగించేందుకే ఫార్మా కంపెనీల ఏర్పాటు**

**బిజెపి అనుసరించే మతోన్మాద విధానాలపై పార్టీ నిరంతరం పోరాటం, కలెక్టర్, అధికారులపై దాడి కరెక్ట్ కాదు....**

**సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం.**



నీలగిరి వార్త, సూర్యాపేట :-

నవంబర్ 21 గురువారం నాడు వామపక్ష నేతలతో కలిసి లగచర్లకు వెళ్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వెల్లడించారు. రైతులకు అండగా నిలవడంతోపాటు బాధిత కుటుంబాలను పరామర్శిస్తామన్నారు. బుధవారం స్థానిక యం.వి.ఎన్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

వికారాబాద్ జిల్లా లగచర్ల లో ఫార్మాకంపెని ఏర్పాటు కోసం నిర్బంధం చేసి రైతుల నుండి భూముల సేకరణ చేయడం సరికాదని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. గురువారం నాడుసిపిఎం,సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమక్రసీ, ప్రజా పంథా, ఇతర వామపక్ష పార్టీలతో కలిసి లగచర్లకు వెళ్లి భాధిత రైతులను పరామర్శ చేస్తామని అన్నారు. రైతుల సమస్యలు తెలుసుకుని ముఖ్యమంత్రి తో మాట్లాడతామని అన్నారు. గతంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం వద్ద ఫార్మా సిటి ఏర్పాటు కోసం భూసేకరణ చేసినప్పుడు కూడ అక్కడి రైతులు వ్యతిరేకించారని గుర్తు చేశారు. గతంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టం అమలు చేయకుండా రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేసిందని ఆయన పేర్కొన్నారు. గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన పదేళ్ల కాలంలో చట్టాలను ఉల్లంఘించి భూసేకరణ చేశారని, ఇప్పుడు కెటిఆర్ రైతుల పక్షాన మాట్లాడడం విడ్డూరంగా వుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లనే బిఆర్ ఎస్ కు బలం చేకూరుతుందని తెలిపారు. లగచర్లలో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చారని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయలేదని అన్నారు. గతంలో రంగారెడ్డి జిల్లాలో ఫార్మా సిటీ కోసం 15 వేల ఎకరాలు సేకరించారని తమ్మినేని వీరభద్రం గుర్తుచేశారు. ఆ ఫార్మా సిటీని రద్దు చేస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు లగచర్లలో ఫోర్త్‌సిటీ పేరుతో రైతుల నుంచి భూములను బలవంతంగా తీసుకోవడం తగదని పేర్కొన్నారు. విదేశీ కంపెనీల ద్వారా ఫార్మా కంపెనీ ఏర్పాటు చేస్తామని చెప్పడం విదేశీ కంపెనీలకు భూములు అప్పగించడమేనని ఆరోపించారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుకు తమ భూములను తీసుకుంటే జీవనోపాధి కోల్పోతామని ఆవేదనతో ఉన్న రైతులను నిర్బంధాలతో గ్రామాన్ని జైలుగా మార్చి ప్రజలను, రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. మూసి నదిలో ఫార్మా కంపెనిల నుండి వచ్చే విషపదార్థాలు కలుస్తున్నాయని, ఫార్మా కంపెనీల వ్యర్థాలు మూసిలో కలవకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పరిపాలనా పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయోత్సవాలకు సిద్ధపడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లలో మహిళలు బస్సులో ఉచితంగా ప్రయాణించడం తప్ప మరే ఇతర పథకాలు అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. అదేవిధంగా రైతు రుణ మాఫీ విషయంలో 31 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి కేవలం 18 వేల కోట్ల రూపాయల మాఫీ మాత్రమే చేశారని పేర్కొన్నారు.లౌకిక వాదాన్ని బలోపేతం చేయడానికి, బిజెపి అనుసరించే మతోన్మాద విధానాలపై తమ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు.ఈ విలేకరుల సమావేశంలోసిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు , కొలిశెట్టి యాదగిరిరావు,మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపెల్లి సైదులు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా 26న నిరసన



**ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షుడు యరగాని గురవయ్య**

నీలగిరి వార్త, హుజూర్ నగర్

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,రైతు ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈనెల 26వ,తేదీన నిరసన కార్యక్రమాలు చేపడతామని ఐ ఎన్ టి యు సి సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలోని 10 జాతీయ కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా,వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 26వ,తేదీన అన్ని మం డల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఐ ఎన్ టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య, ప్రధాన కార్యదర్శి గుంటిక కరుణాకర్ రెడ్డిలు తెలిపారు.

బుధవారం హుజూర్ నగర్ పట్టణంలో ఈనెల 26న, తలపెట్టిన నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఈ సందర్భంగా వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని అన్నారు.డీజిల్,పెట్రోల్,వంట గ్యాస్ ఇతర నిత్యావసర వస్తువుల ధరలను పెంచి పేద ప్రజలపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపిందని అన్నారు.29 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికులకు తీరని అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక బడ్జెట్ సవరించాలని,అత్యధిక ధనవంతుల ఆదాయంపై టాక్స్ పెంచి దానిని విద్యా, వైద్యం,వ్యవసాయ రంగాలకు కేటాయించాలని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లతో పాటు విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని, బొగ్గు బ్లాకుల వేలాన్ని వాయిదా వేయాలని, నేరుగా సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలని,కనీస వేతనం 26,000 ఇవ్వాలని,పెన్షన్ 10,000 రూపాయలు అందరికీ అందించాలని,తమ ఇతర డిమాండ్లు అమలు చేయాలని కోరారు.

ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, యరగాని గురవయ్య,ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షుడు పాశం రామరాజు యాదవ్,మండల అధ్యక్షుడు మేళ్ళచెరువు ముక్కంటి,జిల్లా సహయ కార్యదర్శి చింతకాయల రాము,బ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు సయ్యద్ ముస్తాఫా, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి,మండల అధ్యక్షురాలు గడ్డం వెంకటమ్మ, చింతలపాలెం మండల అధ్యక్షుడు కత్తుల రవిందర్, నేరెడుచర్ల మండల అధ్యక్షుడు శ్రీనివాస్,ఎస్ డబ్ల్యూ సి గోడమ్స్ యూనియన్ అధ్యక్షుడు కందుల వెంకన్న,ఫ్రూట్ మర్చంట్ యూనియన్ అధ్యక్షుడు మద్దం నాగేందర్,పెట్టి వేండర్స్ యూనియన్ అధ్యక్షుడు జాన్ సైదా,పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శీలం వీరయ్య,ఆటో యూనియన్ అధ్యక్షుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఆకాశ దీపోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఉప్పు వాగు వద్ద గల శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో బుధవారం ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ మాట్లాడుతూ కార్తీక దీపం చూసిన వారికి వెలిగించిన వారికి పుణ్యప్రాప్తి జరుగునని ఆయన తెలిపారు . అన్ని పాపాలకు కార్తీక మాసంలో చేసే పూజలు పాపపరహారానికి శ్రీకారం చుట్టాయని తెలిపారు.కార్తీక మాసం శుక్రవారం దేవాలయంలో దీపారాధన అత్యంత వైభవంగా భక్తుల నిర్వహించామని తెలిపారు. ప్రతినిత్యం ఉదయం స్వామివారికి అర్చనలు అభిషేకం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో వనం జగదీశ్వర్ ముసిని అంజన్, , పున్న వెంకటేష్ నేత ఆలయ ప్రధాన అర్చకులు రవి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని పరామర్శించిన వైశ్య కార్పొరేషన్ చైర్మన్

**కల్వ సుజాత గుప్త**



నీలగిరి వార్త హైదరాబాద్:-

ఇటీవల అనుమకొండ లో ఆత్మహత్య చేసుకున్న పేద ఆర్యవైశ్య కుటుంబాన్ని పరామర్శించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మా శెట్టి రాంబాబు అనే పేద ఆర్యవైశ్యుడు ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో కొందరు వేధించగా ఆత్మహత్య చేసుకోని చనిపోయారు ఈరోజు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రభుత్వం తరఫున సహాయం అందేలా చూస్తానని అలాగే మన ఆర్యవైశ్య ప్రముఖులందరితో మాట్లాడి వారి కుటుంబానికి సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ సుజాత గారు వారి లవ కుమార్ వెంట భద్రకాళి దేవస్థానం మాజీ ధర్మకర్త టి వీరన్న అవోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు రామప్ప దేవాలయం మాజీ ధర్మకర్త ఎలగందుల శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ: జిల్లా ఎస్పీ

**నిత్యం వాహనాలు తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయాలి**

**మైనర్ పిల్లలు వాహనాలు ఇవ్వొద్దు - ఎస్పి**





నీలగిరి వార్త పాలకీడు

పోలీస్ స్టేషన్‌ల తనిఖీల్లో భాగంగా ఈరోజు పాలకీడు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ పరిశీలించారు. ఎస్ పి పరిసరాలు, రికార్డ్స్, నేరాల నమోదు, కేసుల దర్యాప్తు, కోర్టు ఫైల్స్ పరిశీలించారు. నేరాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు తనిఖీ చేశారు. ఎస్ ఫీ మాట్లాడుతూ.. నిత్యం వాహనాల తనిఖీలు, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేయాలి అన్నారు. ప్రజలకు బరోసా కల్పించేలా కార్డన్ అండ్ సెర్చ్ లు నిర్వహించాలి ఆదేశించారు. పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదుదారులకు కనీస సౌకర్యాలు కల్పించి, వారితో మర్యాదగా ప్రవర్తించి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అక్రమ రావణా చేసే వారిపై, పాత నేరస్తులపై నిఘా ఉంచాలి పోలీసులకు తెలిపినారు. మండలానికి అంతరాష్ట్ర సరిహద్దు ఉన్నందున కృష్ణ పట్టి సరిహద్దు వెంట నిఘా పటిష్టంగా ఉంచాలని ఆదేశించారు.ఎవ్వరూ కూడా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు అని అన్నారు. పిల్లలకు వాహనాలు ఇస్తే వేగంగా, అజాగ్రత్తగా వాహనాలు తోలుతూ ప్రమాదాల బరినపడతారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ చరమంద రాజు, ఎస్సై లక్ష్మీ నరసయ్య ఉన్నారు.

# నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తున్న జిల్లా గ్రంధాలయం

**జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా గ్రంథాలయం, నిరుద్యోగ యువతకు ఉద్యోగం సాధించడానికి అండగా నిలుస్తుందని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం సాయంత్రం జిల్లా గ్రంథాలయం నందు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. ధనిక, బీద తేడా లేకుండా గ్రంథాలయం అందరికి సేవలను అందిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడి పనిచేస్తున్నారని, పిల్లలు ఉద్యోగం సాధించిన ప్పుడు తల్లిదండ్రులు పొందే ఆనందం మాటలలో చెప్పలేమని ఆయన అన్నారు. జిల్లా గ్రంథాలయం నందు నిరుద్యోగ యువతకు అవసరమైన పుస్తకాలతో పాటు వారికి సౌకర్యాలు కల్పిస్తున్న గ్రంథాలయ ఇంఛార్జ్ శ్యామ్ సుందర్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. రోజుకు 12 గంటల పాటు జిల్లా గ్రంథాలయంలో చదివి నిరుద్యోగ యువత ఇటీవల 36 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని, వారందరికి అభినందనలు తెలియజేస్తూ వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సెక్రటరీ బాలమ్మ, ఇంఛార్జ్ శ్యామ్ సుందర్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇరుగు కోటేశ్వరి, పొనుగోటి నిర్మల, ఎన్ సి రోజా, విశ్రాంత లైబ్రేరియన్ వెంకట్, నాగేశ్వరరావు, బాలాజి నాయక్, రంగారావు, శ్రవణ్, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్



**ఖమ్మం, నీలగిరి వార్త నవంబర్ 20:**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ అండగా నిలుస్తుంది. స్థానిక గొల్లగూడెం (వెలుగుమట్ల) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలను పరీక్షల సమయంలో అవసరమయ్యే సామగ్రి అయినటువంటి కంపాస్ బాక్స్ లు, పెన్నులు, పెన్సిల్లను బుధవారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద విద్యార్థులను తమ వంతుగా ఆదుకుంటామన్నారు. విద్యార్థులు చదువులో రాణించాలని, ఆ విధంగా తల్లిదండ్రులకు పాఠశాలలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన వారికి 5000 రూపాయలు నగదును అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గెల్లా శ్రీరామ్, లయన్ డిసిపి రావు, లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వేశ్వర రావు, దుర్గా నాగేశ్వరరావు, వి వెంకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటేలో ప్రథమ బహుమతి సాధించిన ఏ ఎస్ ఆర్ కళాశాల విద్యార్థి

**ఎస్.కె ఖదీర్ పాషా గోల్డ్ మెడల్ తో కళాశాలకు పేరు ప్రఖ్యాతలు**

**అభినందించిన కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు**



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 20:**
గోవాలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలో ఏ ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఎస్.కె ఖదీర్ పాషా తన ప్రతిభను చాటి ప్రథమ స్థానం కైవసం చేసుకుని గోల్డ్ మెడల్ తో కళాశాలతో పాటు జిల్లాకు పేరు ప్రఖ్యాతలు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో ఆ విద్యార్థినిని ప్రిన్సిపల్ ఆర్ గోవిందరావు, అధ్యాపకులు కళాశాల సిబ్బంది ఖదీర్ పాషాను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గోవిందరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతి, క్రీడా రంగాలలో రాణించాలన్నారు. ఖదీర్ జాతీయస్థాయిలో తన ప్రతిభను చాటి కళాశాలకు ఖమ్మం జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించడం అభినందనీయం అన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డికి డీఆర్ యూసీసీ సభ్యుడి కృతజ్ఞతలు



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 20:**
ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో దక్షిణ మధ్య రైల్వే( సికింద్రాబాద్) డివిజనల్ యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (డీఆర్ యూసీసీ) నామినేటెడ్ సభ్యుడిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన యరమల శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ఆయన.. ఎంపీ రఘురాం రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి.. శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. ఉభయ జిల్లాల్లో రైల్వే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా చూడాలని.. స్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పనకు రైల్వే బోర్డు సమావేశాల్లో చర్చించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కొత్తగూడెం నుంచి పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన ఆర్డీఓ

**ఇంటింటి సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి**

**ముదిగొండ నీలగిరి వార్త నవంబర్ 20**
ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం లో ఉష శ్రీ జిన్నింగ్ మిల్ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ గరిడే నరసింహారావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పత్తి కొనుగోలు, పత్తి ట్రాన్స్పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జిన్నింగ్ మిల్ నిర్వాహకులు రైతులను రాత్రి సమయంలో ట్రాక్టర్లు వెహికల్స్ బయటే ఉంచుతున్నారని చెప్పడంతో జిన్నింగ్ మిల్ నిర్వాహకులతో మాట్లాడి రైతులకు ఎలాంటి భద్రతా ఇబ్బంది లేకుండా లోపలికి అనుమతించి మద్దతు ధరకి పత్తి కొనుగోలు చేస్తూ..రైతులకు భరోసా కల్పించాలని జిన్నింగ్ మిల్ నిర్వాహకులకు సూచించారు. తేమ శాతం పేరుతో ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలు ప్రకారం పూర్తి పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించాలని సూచించారు.అనంతరం న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఇంటింటి సర్వేలో భాగంగా నేరుగా ఇంటి వద్దకే వెళ్లి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని, ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను చూసి, వాటి పై నమోదు చేసిన ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచి పెట్టవద్దని, అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాలు సేకరణ చేయాలని ఆర్డీఓ ఎన్యూమరేటర్లను ఆదేశించారు.వారి వెంట ముదిగొండ మండల







తహశీల్దార్ సునీత ఎలిజబెత్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా, ప్రసన్న కుమార్,నేలకొండపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ వి.నాగేశ్వరి, జిన్నింగ్ మిల్ నిర్వాహకులు రమేష్ న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయితీ సెక్రటరీ డేగల.సురేష్ ఉన్నారు.

## సమయాన్ని సద్వినియోగం చేసుకోండి



**ఉపాధి అవకాశాలపై దృష్టి సారించండి**

**జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎస్ మాధవి**

**ఖమ్మం నీలగిరి వార్త నవంబర్ 20:**
సమయం ఎంతో విలువైనదని అలాంటి సమయాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎస్ మాధవి అన్నారు. బుధవారం స్థానిక శాంతినగర్ ఏ ఎస్ ఆర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు పోటీ పరీక్షలపై అవగాహన కల్పించారు. ఉన్నత చదువులు పూర్తి చేసిన తర్వాత జీవితంలో స్థిరపడేందుకు వివిధ రంగాలలో ఏ విధంగా రాణించాలి అనే విషయాలపై కూలంకశంగా వివరించారు. ఈ రంగమైన ఎంచుకొని ఆయా రంగాలలో స్థిరపడాలని కొనేవారు ముందుగా ఇంటర్మీడియట్ విద్యలో బలమైన పునాది ఏర్పరచుకోవాలన్నారు. అందుకోసం సమయాన్ని వృధా చేయకుండా ఆయా సబ్జెక్టులలో మంచి పట్టు సాధించాలన్నారు. వివిధ పోటీ పరీక్షలకు పోటీపడే విద్యార్థులు ఎస్ ఎస్ సి యు పి ఎస్ ఎస్ సి, ఐబీపీఎస్, ఆర్ ఆర్ బీ , ఎన్డీఏ, ఎస్ ఎస్ బి లు నిర్వహించే పోటీ పరీక్షలపై ఇంటర్ ప్రథమ ద్వితీయ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థులు డిజిటల్ ప్రపంచానికి బానిసలు కావద్దని హెచ్చరించారు. పుస్తక పరిజ్ఞానంతో పలు ఉద్యోగాలకు నిర్వహించే పూర్తి పరీక్షలపై అవగాహన పెంచుకొని మంచి మంచి రంగాలలో ఉన్నత శిఖరాలను అధిగమించి విద్యార్థులు జీవితంలో స్థిరపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆర్ గోవిందు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు

**సీనియారిటీ ప్రాధాన్యతతో జర్నలిస్టులకు సభ్యత్వాలు**

**జర్నలిస్టులు ఐక్యమత్యంతో ఇండ్ల స్థలాలు పొందాలి**

**సభ్యత్వాలతో ఖమ్మం ప్రెస్ క్లబ్లో జర్నలిస్టుల కోలాహలం**





**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 20 :**
ఇళ్ల స్థలాల కోసం గత రెండు దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న ఖమ్మం జర్నలిస్టులకు 'స్తంభాద్రి జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మం తీపికబురు అందించింది. బుధవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సీనియారిటీ ప్రాధాన్యతతో జర్నలిస్టులకు హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హౌసింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు కనకం సైదులు, బొల్లం శ్రీనివాస్ లు మాట్లాడుతూ... 'స్తంభాద్రి జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ – ఖమ్మం నియమ నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుత అక్రిడిటేషన్ తో పాటు గత సీనియారిటీని పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. జర్నలిస్టులు ఐక్యమత్యంతో త్వరగా ఇళ్ల స్థలాలు పొందాలని జర్నలిస్ట్ యూనియన్లు అభిప్రాయబడ్డాయి. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాంనారాయణ, టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ... జర్నలిస్టులు తమ హక్కుల కోసం ఐక్యమత్యంతో పోరాడితేనే సమస్య త్వరగా పరిష్కారం అవుతుందన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో హౌసింగ్ సొసైటీకి మా సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించారు. జర్నలిస్టులు ఎవ్వరూ అపోహలకు పోవద్దని, హౌసింగ్ సొసైటీ నియమ నిబంధనలననుసరించి అర్హత కలిగిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు న్యాయం జరుగుతుందని అన్నారు. సోషల్ మీడియా వేదికగా జరిగే దుష్ప్రచారాలను నమ్మొద్దని, జర్నలిస్టులు విజ్ఞతతో ఆలోచించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ సభ్యులు ఏనుగు వెంకటేశ్వరరావు, వెన్నబోయిన సాంబశివరావు, మైసా పాపారావు, బత్తుల వాసు, ఆలస్యం అప్పారావు, మాటేటి వేణుగోపాల్, నర్వనేని వెంకట్రావు, నలజాల వెంకట్రావు, చిర్రా రవి, సత్తుపాటి రామయ్య, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు డ్రైనేజీలకు శంకుస్థాపన చేసిన ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు



**భద్రాచలం నీలగిరి వార్త :**
పట్టణంలోని వివిధ కాలనీలలో భద్రాచలం గ్రామపంచాయతీ జనరల్ ఫండ్ నుండి, సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి బుధవారం భద్రాచల ఎం ఎల్ ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్, వ్యవస్థను అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి, భీమవరపు వెంకట రెడ్డి, పంచాయతీ ఈఓ శ్రీనివాస్ రావు, పంచాయతీరాజ్ ఏఈ శ్రీరామ్, రత్నం రమాకాంత్ , నర్రా రాము, నవాబ్ గారు, రసమళ్ళరాము,శేషం భాస్కర్, వసంతల రాజేశ్వరి, కట్ట కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి ఎన్.ఆర్.ఐ వితరణ



**భద్రాచలం నీలగిరి వార్త:**
ప్రముఖ పర్యావరణ ప్రేమికులు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత లయన్ డాక్టర్ గోళ్ళభూపతిరావు, మంజులరాణి దంపతుల కుమారుడు అమెరికాలో ఉంటున్న డాక్టర్ గోళ్ళ వరుణ్ కుమార్, డాక్టర్ సౌమ్య దంపతుల పెళ్లి రోజు సందర్భంగా భద్రాచలం వెంకటేశ్వర కాలనీలో వెంకటేశ్వర స్వామి ఆలయ పునః నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందచేశారు . ఈ సందర్భంగా భద్రాచలంలో జరిగే ఏ మంచి కార్యక్రమానికైనా తన వంతుగా సేవా కార్య క్రమాలు నిర్వహిస్తానని,పర్యావరణ కార్యక్రమాలువిన్నూతనంగా భద్రాచలంలో అమలు పరుస్తానని భూపతిరావు అన్నారు.

## జిల్లాస్థాయి వైజ్ఞానిక పోటీల్లో క్రాంతి విద్యాలయం విద్యార్థుల విజయం



**భద్రాచలం నీలగిరి వార్త :**
రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన 52వ రాష్ట్ర స్థాయి బాల వైజ్ఞానిక్ ప్రదర్శనలో భద్రాచలంకు చెందిన క్రాంతి విద్యాలయం విద్యార్థులు విజయదుందుభి మోగించారు. అన్నపురెడ్డిపల్లి మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక పోటీలలో క్రాంతి విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న వి.రేవంత్ ట్రాన్స్ పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో సీనియర్ల అందరిలోకి అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానం కైవసం చేసుకున్నాడు. ఇదే విభాగంలో జూనియర్ల పోటీల్లో 8వ తరగతి చదువుతున్న ఏ. దార్నిత లక్ష్మి ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. రేవంత్ చేపట్టిన మద్యం సేవిస్తే హెల్మెట్ సహాయంతో ద్విచక్ర వాహనం కదలదు, ఇంతే కాకుండా ప్రమాదాలు సంభవించినప్పుడు ఆప్తులకు ప్రమాదం ఎక్కడ జరిగిందో అనే సమాచారం అడ్రస్ తో సహా తమ సొంత వారికి చేరుతుంది. జూనియర్ల విభాగంలో దార్నిత దివ్యాంగుల కోసం బ్లూటూత్ సహాయంతో చేతివేళ్ల కదలికల ద్వారా వీల్ చైర్ ను నియంత్రించే పరికరాన్ని ప్రాజెక్టు రూపంలో అందజేశారు .ఫ్లడ్ అలర్ట్ ప్రాజెక్టును అందించిన హర్షిత్ కు గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టును ముందుంచిన సాహితీకి ప్రత్యేక ప్రశంస పత్రాలు అందజేశారు .అన్నపురెడ్డిపల్లిలో జరిగిన ముగింపు వేడుకల్లో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే. ఆదినారాయణ పాఠశాల డైరెక్టర్ సోమరౌత్.శ్రీనివాసరావు విద్యార్థులకు, ప్రాజెక్ట్ గైడులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టారు ఐ. హేమ శిల్ప,సైన్స్ కోఆర్డినేటర్ సిహెచ్. మాధురి, పి.జ్యోతిర్మయి, వై.విజయ రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలి

**తెలంగాణ ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి**

**ఆహార భద్రత చట్టం ఉల్లంఘనలపై డిఆర్డీవో కు ఫిర్యాదులు అందించాలి**

**ఏన్కూర్, వైరా, కొణిజర్ల మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఫుడ్ కమీషన్ సభ్యులు**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 20:**
ఆహార భద్రత చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలని తెలంగాణ ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ అన్నారు. బుధవారం తెలంగాణ ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి లు ఏన్కూర్, కొణిజర్ల, వైరా మండలాల్లో పర్యటించి ఏన్కూరులో అంగన్వాడి కేంద్రం, కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, హిమామ్ నగర్ గ్రామంలో చౌకధరల దుకాణం, కొనిజర్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, తనికెళ్ళ గ్రామంలోని కస్తూరిబా బాలుర రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. ఏన్కూరు అంగన్వాడి కేంద్రం తనిఖీ చేసి అంగన్వాడి కేంద్రంలో ఉన్న కోడిగుడ్ల సైజ్ , నాణ్యతను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, పోషకాల లోపం పిల్లల గుర్తింపు, అనీమియా గర్భిణీ మహిళల గుర్తింపు, వారికి ఐరన్ మాత్రలు సరఫరా, మొదలగు వివరాలు తెలుసుకున్నారు. ఏన్కూరు కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి బాలికల రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి ఎంత మందికి 12 శాతం ఉందో తెలుసుకున్నారు. కేజీబీవి వంటశాలలో గుడ్ల సైజ్, ఆహార పదార్దాల నాణ్యతను తనిఖీ చేశారు. ఏన్కూరులో రేషన్ షాప్ ను తనిఖీ చేసి రేషన్ షాపు పరిధిలో ఆహార భద్రత కార్డులు, అంత్యోదయ కార్డులు ఎన్ని ఉన్నాయి, బియ్యం, ఆయిల్ నాణ్యత గా సరఫరా చేస్తున్నారా లేదా అని పరిశీలించి, రేషన్ కార్డుదారులతో బియ్యం సరిగ్గా సరఫరా అవుతుందా, ఓటిపి సమస్యలు ఏమైనా ఉన్నాయా వంటి వివరాలను ఆరా తీశారు. ఏన్కూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు, మధ్యాహ్నం భోజనం నాణ్యత, పిల్లలకు అందే చదువు, పౌష్టికాహారం వివరాలు తెలుసుకున్నారు. వైరా ఎం.ఎల్.ఎస్. పాయింట్ పరిశీలించి, బియ్యం, చక్కెర స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్రమ రవాణాలో పట్టుకున్న బియ్యం, చక్కెర ఎన్ని రోజుల వ్యవధిలో డిస్పోజ్ చేస్తున్నారు, తదితర వివరాలను తెలుసుకున్నారు. కొణిజర్ల పి.హెచ్.సి. పరిశీలించిన ఫుడ్ కమీషన్ సభ్యులు రోగులకు ఎటువంటి వైద్య చికిత్సలు అందిస్తున్నారు, గర్భిణీ మహిళలకు అందించే సేవలు అడిగి తెలుసుకున్నారు. ప్రతినెలా పి.హెచ్.సి. పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా 102 వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలను తీసుకుని వచ్చి అవసరమైన చికిత్స అందిస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. గర్భిణీ మహిళలకు అనీమియా ఉంటే చేపట్టే చర్యలను అడిగి తెలుసుకున్నారు. గైనిక్ సేవలు అవసరమైతే జిల్లా ఆసుపత్రికి 102 ద్వారా పంపుతామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య తక్కువగా నమోదు కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కొణిజర్ల ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి కిచెన్, స్టోర్ రూం పరిశీలించారు. స్టోర్ రూం లోపాల ఉన్న మెనూ బోర్డును పిల్లలకు కనబడే విధంగా బయట ఏర్పాటు చేసి మెనూ ప్రకారం భోజనం అందించాలని,కూర గాయలు రోజు వారీగా తెచ్చుకుంటున్నార, ఒకే రోజు అన్ని రోజులకు సరిపడ తెచ్చుకుంటున్నార అని అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు సరుకులను, నాణ్యతగా తెచ్చి సుచికరంగా వడ్డించి అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బాలికలతో మాట్లాడుతూ, రోజువారీ మూడు పూటలా అందిస్తున్న ఆహారం, కోడిగుడ్లు, తదితర వివరాలను ఆరా తీశారు. తనికెళ్ళ లోని కస్తూరిబా బాలుర రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాల సందర్శించి, కిచెన్, స్టోర్ రూమ్, టాయిలెట్లు, తరగతి గదులు పరిశీలించారు. మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ పట్టిక పిల్లలకు అందుబాటులో ఉండే విధంగా ప్రదర్శించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫుడ్ కమీషన్ సభ్యులు మాట్లాడుతూ ఆహార భద్రత చట్టం అమలు క్షేత్రస్థాయిలో జిల్లా అధికారులతో కలిసి పరిశీలించామని, ఇందులో గుర్తించిన అంశాలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ప్రతి పౌరుడికి పౌష్టిక ఆహారం హక్కుగా రాజ్యాంగబద్దంగా అందిస్తూ ఆహార భద్రత చట్టం కల్పించిందని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల నిర్వహణ, పిల్లల బరువు, ఎత్తు, పిల్లలకు బాలామృతం సరఫరా, ఎగ్, భోజనం మెనూ అన్ని



పరిశీలించామని తెలిపారు. పిల్లల ఎదుగుదలకు పౌష్టిక ఆహారం అవసరమని రెసిడెన్షియల్ పాఠశాలల్లో పౌష్టికాహారం సరఫరాను పరిశీలించడం జరిగిందని అన్నారు. ఆహార భద్రత చట్టంకు భంగం కలిగితే లబ్దిదారులు ఫిర్యాదు చేస్తే 25 శాతం ఫైన్ తో చెల్లించాల్సి ఉంటుందని, హక్కుల భగ్నం కలిగితే జిల్లా స్థాయిలో పి.డి. డి.ఆర్.డి.ఓ. లకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఆహర భద్రత చట్టంపై విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ధాన్యం నిల్వలను ఎలా భద్రపరుస్తున్నారు గోదాంలను పరిశీలిస్తున్నామని అన్నారు. వైద్య శాఖ పరిధిలో తీసుకుంటున్న చర్యలను, ఆస్పత్రులు పరిశీలిస్తామని, రేపటి రివ్యూలో అన్ని అంశాలు చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.